# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
గురువారం
27-07-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 202
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, గురువారం, తిథి : నవమి మ.03.48 వరకు, నక్షత్రం: విశాఖ, తె :01.10 వరకు, వర్జ్యం: ఉ.05.22-06.56 వరకు, దుర్ముహూర్తం: మ.03.22-04.13 వరకు, రాహుకాలం: మ.01.58-03.35 వరకు





## తెలుగు రాష్ట్రాల్లో ఏటా వేల సంఖ్యలో మిస్సింగ్ కేసులు

72,767 మంది బాలికలు, మహిళలు అదృశ్యం

అదృశ్యంపై కేంద్ర ప్రభుత్వం కీలక విషయాలు వెల్లడి

2




## దేశ ప్రజలకు హామీ ఇస్తున్నా..

ప్రపంచ మూడో ఆర్థికశక్తిగా భారత్!

సమావేశాల టూరిజానికి 'భారత్ మండపం' ఊతమిస్తుంది

భారత్ అభివృద్ధి ప్రయాణం ఆగదు

బీజేపీ మూడోసారి అధికారంలోకి..

ప్రధాని నరేంద్ర మోదీ

వివరాలు.. 2లో



## మోదీ సర్కార్‌పై అవిశ్వాస తీర్మానం..

నోటీసులు అందించిన కాంగ్రెస్, బీఆర్ఎస్

తీర్మానాన్ని ఆమోదించిన లోక్‌సభ స్పీకర్

విపక్షాలు ఆందోళనలతో దద్దరిల్లిన పార్లమెంట్..

వివరాలు.. 2లో



## ఇది నా హక్కులకు భంగం

మైక్ కట్ చేయడం.. నాకు 'అవమానమే'

కాంగ్రెస్ అధ్యక్షుడు, విపక్షనేత మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆగ్రహం

మీ మాటలకు చేతలకూ పొంతన లేదు

మీ లేఖ వాస్తవరూపంలో ఉన్నది కాదు

పదాలకు, మీ చేతలకు ఎంతో తేడా ఉంది

అమిత్ షాపై మల్లికార్జున ఖర్గే విమర్శలు

వివరాలు.. 2లో

### మంచిమాట

ఏమీ లేనట్టు..
అన్నీ పోయినట్టు
ఎప్పుడూ ఉండకు..!
ఏమీ లేకున్నా.. అన్నీ ఉన్నట్టే
ఉండటం మొదలెట్టు..!
అప్పుడే అన్నీ రావడం
మొదలెడతాయి..!

శుభోదయం

# వరుణుడి ఉగ్రరూపం



## దేశ వ్యాప్తంగా వర్ష బీభత్సం

లోతట్టు ప్రాంతాలకు హెచ్చరికలు

పొంగిపొర్లుతున్న వాగులు, నదులు

వర్షాలతో నగరాలు అతలాకుతలం

గోదావరికి పోటెత్తిన వరద..

తుంగభద్ర డ్యామ్‌కు లక్ష క్యూసెక్కుల వరద

కృష్ణమ్మకు జలకళ..

రానున్న రెండ్రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం

కొన్ని జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ

మరికొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్..

వాతావరణ శాఖ హెచ్చరిక

**రెండు రోజుల పాటు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు తోడు ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వచ్చి చేరుతున్న వరద ప్రవాహంతో సాగునీటి ప్రాజెక్టులు, ప్రధాన జలాశయాలకు వరద పోటెత్తుతోంది. జనజీవనం స్తంభించింది. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. ప్రధాన జలాశయాలు, సాగునీటి ప్రాజెక్టులకు వరద క్రమంగా పెరుగుతుండటంతో పరవళ్లు తొక్కుతున్నాయి. వారం రోజుల క్రితం వెలవెలబోయిన జలాశయం.. ప్రస్తుతం పరవళ్లు తొక్కుతున్నా. లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులను కలెక్టర్లు ఆదేశించారు. ముంపు ప్రాంత గ్రామాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలన్నారు.**

న్యూఢిల్లీ, జూలై 26 : దేశ వ్యాప్తంగా గత కొన్నిరోజులుగా వర్షాలు బీభత్సంగా కురుస్తున్నాయి. దీంతో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) పలు ప్రాంతాలకు హెచ్చరికలు జారీ చేసింది. మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. రానున్న రెండు రోజుల్లో గోవా, మహారాష్ట్ర కొంకణ్ ప్రాంతం, కోస్తా కర్ణాటక, కోస్తాంధ్ర, తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ బుధవారం తెలిపింది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో రానున్న మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. మరోవైపు కొన్ని ప్రాంతాల్లో వాతావరణ శాఖ 'రెడ్ అలర్ట్' ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాయ్ గఢ్ జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలకు అధికారులు గురువారం వరకు సెలవు ప్రకటించారు. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల్లో ఆకస్మిక వరదలు, ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. మరోవైపు బియాస్ నది కారణంగా వాయువ్య భారత దేశంలో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. జూన్ 24న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి హిమాచల్ ప్రదేశ్ లో 652 ఇళ్లు పూర్తిగా దెబ్బతినగా.. 6,686 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. 236 దుకాణాలు, 2,037 గోశాలలు దెబ్బతిన్నట్లు రాష్ట్ర ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్ డేటాను ఉటంకిస్తూ పీటీఐ తెలిపింది. జులై 26-27 తేదీలలో హిమాచల్ ప్రదేశ్‌లోని కొన్ని జిల్లాలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రాంతీయ వాతావరణ కార్యాలయం 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు, బురదజల్లులు, నదులలో ప్రవాహాలు పెరగడం వంటి హెచ్చరికలు చేసింది. మరోవైపు ముంబయి మెట్రోపాలిటన్ ప్రాంతానికి 'ఆరెంజ్

..మిగతా 2లో

## దంచికొట్టిన భారీ వర్షం..

ఏపీలో 6 జిల్లాలకు రెడ్ అలర్ట్

13 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్..

2



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భారీ వర్షాల దృష్ట్యా సీఎస్, డీజీపీ సమీక్ష

హైదరాబాద్‌లో హై అలర్ట్ ప్రకటించిన జీహెచ్ఎంసీ



**హైదరాబాద్, జూలై 26 (మనం న్యూస్):** రానున్న రెండు రోజులు.. తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో తెలంగాణలో రెడ్ అలర్ట్ జారీ చేశారు. భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు తెలిపిన వాతావరణ శాఖ మరో రెండు రోజుల పాటు రెడ్ అలర్ట్ జారీ చేసింది. బుధవారం, గురువారం అతి నుండి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. బుధవారం నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలకు రెడ్ వార్నింగ్ జారీ చేసింది. దక్షిణ తెలంగాణ పూర్తిగా ఆరెంజ్

..మిగతా 2లో


# సీమకు తీరని ద్రోహం..

ఆ పాపం జగన్‌దే : చంద్రబాబు

సీఎం జగన్ అజ్ఞానం, మూర్ఖత్వంతో రాష్ట్రాన్ని సర్వనాశనం

రాయలసీమ రాళ్ల సీమ కాకూడదు

తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతానికి ఊపిరి పోసిన వ్యక్తి ఎన్టీఆర్



**మంగళగిరి, జూలై 26 (మనం న్యూస్):** సీఎం జగన్మోహన్ రెడ్డి అజ్ఞానం, మూర్ఖత్వంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని టీడీపీ అధినేత చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి సాగునీటి ప్రాజెక్టులే ఓ ఉదాహరణ అని చెప్పారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సాగునీటి ప్రాజెక్టులు నాశనమైన తీరున ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాయలసీమ రాళ్ల సీమ కాకూడదంటూ తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతానికి ఊపిరి పోసిన వ్యక్తి ఎన్టీఆర్. దేశంలో ఏ రాష్ట్రానికీ లేని నదీవనరులు మనకు ఉన్నాయి. నదులు అనుసంధానం చేస్తే ప్రతి ఎకరాకు నీరు ఇవ్వొచ్చు. నీటిపారుదలశాఖను నాశనం చేసిన జగన్ సమాధానం చెప్పాలి. సీమకు తీరని ద్రోహం చేసిన పాపం జగన్‌దే అని చంద్రబాబు మండిపడ్డారు.

# మరింత సులభంగా ప్రభుత్వ వైద్యసేవలు

ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానంతో గ్రామీణ ప్రజలకు ఎంతో మేలు

1.8 కోట్ల మందికి గ్రామాల్లోనే వైద్యం

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని



**మంగళగిరి, జూలై 26 (మనం న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానంతో గ్రామీణ ప్రజలకు ఎంతో మేలు కలుగుతోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఇప్పటివరకు 1.8 కోట్ల మంది వైద్యసేవలు పొందారని తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలుపై మంత్రి రజిని మంగళగిరిలోని తన కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా గర్భిణులకు మరింత

..మిగతా 2లో

# వైఎస్ఆర్‌సీపీని వీడేది లేదు

అధిష్టాన నిర్ణయమే శిరోధార్యం

ఎంపీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ స్పష్టీకరణ



**రామచంద్రపురం, జూలై 26 (మనం న్యూస్):** 'పార్టీ అభివృద్ధికి, కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది. పార్టీ అధిష్టాన నిర్ణయమే శిరోధార్యం.వైయస్ఆర్సీపీ నా సొంత పార్టీలా భావిస్తాను. ఇటీవల కొన్ని పత్రికలు, చానళ్లల్లో నేను పార్టీ మారుతున్నట్లు వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదు. నేను వైఎస్ఆర్సీపీని వీడేది లేదు...' అని

..మిగతా 2లో



# బాహుబలిలో కుంతల రాజ్యం..

జగనన్న పాలనలో గుంతల రాజ్యం

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఎద్దేవా

2



## ఉపాధి, శిక్షణపై విస్తృత అధ్యయనం

యువతకు ఉపాధి, పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడులు, వృత్తి విద్య, శిక్షణపై అధ్యయనమే లక్ష్యం

ముగిసిన మంత్రి బుగ్గన విదేశీ పర్యటన

**అమరావతి, జూలై 26 (మనం న్యూస్):** రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ మంత్రి

..మిగతా 2లో

# వరుణుడి ఉగ్రరూపం

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

వార్నింగ్‌లో ఉన్నట్లు వాతావరణశాఖ తెలిపింది. గురువారం) దాదాపుగా 8 జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ ప్రకటించింది. అందుకోసమని రెడ్ అలర్ట్ ప్రకటించింది. అలాగే రేపు కొన్ని ఈశాన్య, తూర్పు తెలంగాణతో పాటు పశ్చిమ తెలంగాణలోని జిల్లాలకు కూడా రెడ్ అలర్ట్ ఉంది. మిగితా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనివాతావరణశాఖ తెలిపింది. అంతేకాకుండా హైదరాబాద్‌లో ఈ రెండు రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని ప్రదేశాల్లో వరదలు వచ్చే అవకాశం కూడా ఉన్నట్లు వాతావరణశాఖ తెలిపింది. హైదరాబాద్ వాతావరణ శాఖ సలహా ప్రకారం.. హైదరాబాద్‌లో రోడ్లు, లోతట్టు ప్రాంతాలలో జలమయమవుతాయని.. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుందని, రోడ్లు తడిచి జారే అవకాశం ఉంటుంది కనుక వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలే ప్రమాదం ఉండగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. డ్రైనేజీ అడ్డుపడడమే కాకుండా కొన్ని గంటలపాటు విద్యుత్, నీరు, ఇతర సామాజిక అవాంతరాలు కూడా కలిగే అవకాశం ఉందని హెచ్చరించింది

### హైదరాబాద్‌లో హై అలర్ట్ ప్రకటించిన జీహెచ్ఎంసీ

జంట నగరాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున హైదరాబాద్ వాసులను జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది. ఈ మేరకు నగరంలో హై అలర్ట్ ప్రకటించింది. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించింది. సహాయం కోసం 9000113667 నంబర్‌ను సంప్రదించాలని తెలిపింది. 70లక్షల మందిని ఎస్ఎంఎస్‌ల ద్వారా అప్రమత్తం చేసింది. మరోవైపు, నగరంలో భారీ వర్ష సూచన నేపథ్యంలో.. ఐటీ ఉద్యోగుల పని వేళల్లో మార్పులను ఈ నెల 27 నుంచి వచ్చే నెల 1 వరకు కొనసాగించాలని సైబరాబాద్ పోలీసులు సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పరకుండా.. 3 దశలుగా విధుల ముగింపు వేళలు ఉండాలని పేర్కొంది. ఫేజ్-1 మధ్యాహ్నం 3 గంటలకు.. : ఐకియా నుంచి సైబర్ టవర్స్ దారిలోని సంస్థలు, రహేజా మైండ్‌స్పేస్‌లోని కంపెనీలు, టీసీఎస్, హెచ్ఎస్‌బీసీ, డెల్, ఫీనిక్స్, ఒరాకిల్, క్వాల్‌కామ్, టెక్ మహీంద్ర, పూర్వా సమ్మిట్‌లోని కంపెనీలు. ఫేజ్-2 సాయంత్రం 4 గంటలకు.. : ఐకియా, బయోడైవర్సిటీ, రాయదుర్గం సమీప ప్రాంతాల్లోని నాలెడ్జ్ సిటీ, నాలెడ్జ్ పార్క్, టీహబ్, గెలాక్సీ, ఎల్‌టీఐ అండ్ ట్విట్జా, కమర్జోమ్, ఆర్.ఎం.జడ్ నెక్సిటీ, స్కైవ్యూ, దివ్యశ్రీ ఓరియన్, అసెండాస్, ఇతర కంపెనీలు. ఫేజ్-3 మధ్యాహ్నం 3-6 గంటల మధ్య: మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, విప్రో, సెంటారస్, బ్రాడ్‌వే, విర్టుసా, బీఎస్ఆర్ ఐటీపార్క్, ఐసీఐసీఐ, వేవ్‌రాక్, అమెజాన్, హనీవెల్, హిటాచీ, సత్వా క్యాపిటల్, క్యాప్ జెమిని, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, క్యూసిటీ, డీఎల్ఎఫ్, ఇతర ఐటీ పార్కుల్లోని కంపెనీలు.

### గోదావరికి పోటెత్తిన వరద.. భద్రాచలంలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

భద్రాచలం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం వద్ద గోదావరికి వరద పోటెత్తుతోంది. గంటగంటకు గోదావరి నీటి మట్టం క్రమంగా పెరుగుతోంది. బుధవారం మధ్యాహ్నం 3 గంటల వరకు 44.4 అడుగుల మేర నీరు చేరినట్లు అధికారులు తెలిపారు. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. గోదావరి నీటిమట్టం మరో నాలుగు అడుగులు పెరిగి 48 అడుగులకు చేరితే రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. భద్రాచలం వద్ద గోదావరి నుంచి 9,92,794 క్యూసెక్కుల వరద దిగువకు ప్రవహిస్తోంది. మొదటి ప్రమాద హెచ్చరిక జారీ నేపథ్యంలో అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని సూచించారు.

### తాలిపేరు ప్రాజెక్టులోకి భారీగా వరద

మరోవైపు, తాలిపేరు ప్రాజెక్టులోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతుండటంతో.. దిగువప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ప్రియాంక సూచించారు. తాలిపేరు నుంచి దిగువకు 2 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. లోతట్టుప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముంపుప్రాంత గ్రామాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. అలాగే, భద్రాచలం-చర్ల రోడ్డుపై రాకపోకలు నియంత్రించాలని స్పష్టం చేశారు.

### తుంగభద్ర డ్యామ్‌కు లక్ష క్యూసెక్కుల వరద

కర్ణాటకలోని ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు తుంగభద్ర జలాశయానికి వరద పోటెత్తుతోంది. ఉత్తర, దక్షిణ కన్నడ ప్రాంతాల నుంచి తుంగభద్ర జలశయానికి లక్ష క్యూసెక్కుల వరద చేరుతోంది. బుధవారం డ్యాంలోకి 1,08,019 క్యూసెక్కులు ఇన్ ఫ్లో ఉండగా, అవుట్ ఫ్లో 198 క్యూసెక్కులు నమోదైంది. డ్యాంలో గరిష్ఠ నీటి నిల్వ 105.788 సామర్థ్యం ఉండగా.. ప్రస్తుతం 40.136 టీఎంసీ నీటిమట్టం ఉంటుంది. డ్యామ్‌లో 1633 అడుగుల పూర్తిస్థాయి నీటిమట్టానికి గానూ 1611.27 నీటిమట్టం ఉన్నట్లు డ్యామ్ సెక్షన్ అధికారి రాఘవేంద్రరావు తెలిపారు. ఎగువ నుంచి వరద మరింత పెరిగే సూచనలు ఉన్నాయని, ఈ నెల చివరి నాటికి తుంగభద్ర డ్యాం నిండే అవకాశం ఉందని ఆయన తెలిపారు. టీబీ డ్యాంకు ఆశించిన మేరకు వరద చేరుతుండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

(మొదటిపేజీ తరువాయి)

అలర్ట్, రత్నగిరి, రాయ్ గఢ్‌లకు 'రెడ్' అలర్ట్‌ను ముంబయి ప్రాంతీయ వాతావరణ కేంద్రం జారీ చేసింది. అక్కడ గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నా. దీంతో జనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహారాష్ట్రలోని రాయ్ గఢ్ జిల్లాలో బుధవారం ఉదయం 10 గంటల వరకు సగటున 104 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలకు బుధవారం కలెక్టర్ డాక్టర్ యోగేష్ మహసే సెలవు ప్రకటించారు. మరోవైపు ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరాల్లో పశ్చిమ మధ్య, దానిని ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోందని ఐఎండీ తెలిపింది. ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరాల్లో ఇది నెమ్మదిగా వాయువ్య దిశగా కదులుతుందని పేర్కొంది.

## దంచికొట్టిన భారీ వర్షం..

అమరావతి, జూలై 26 (మనం న్యూస్): ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరంలో బలపడిన అల్పపీడనం. వాయుగుండంగా మారే అవకాశంఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇది నెమ్మదిగా వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఏపీలో మరో మూడు రోజులు విస్తారంగా వర్షాలు. పడనున్నాయని ఐఎండి పేర్కొంది. రానున్న 48 గంటల పాటు భారీ నుండి అతిభారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక జారీ అయ్యింది. మిగిలిన జిల్లాలో రానున్న రెండు రోజులు మోస్తారు నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయంటున్న వాతావరణ శాఖ వెల్లడించింది. కర్నూలు, నంద్యాల, పల్నాడు, ఎన్టీఆర్, పశ్చిమ, అల్లూరి జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది వాతావరణ శాఖ. అలాగే శ్రీకాకుళం, మన్యం, విజయనగరం, అల్లూరి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. విశాఖ, అనకాపల్లి, కాకినాడ, తూ.గో, ప.గో, కోనసీమ, ఏలూరు, కష్టా, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం. ఉందని వాతావరణం శాఖ తెలిపింది.

### కృష్ణమ్మకు జలకళ..

గత కొన్ని రోజులుగా కృష్ణా పరీవాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణమ్మ జలకళ సంతరించుకుంది. ఎగువ నుంచి భారీగా వరదనీరు వస్తుండటంతో ప్రకాశం బ్యారేజీ అన్నిగేట్లను ఎత్తి దాదాపు లక్ష క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాయంత్రానికి 1.20లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేసే అవకాశముందని అధికారులు తెలిపారు. ఈ సీజన్‌లో ప్రకాశం బ్యారేజీ నుంచి దిగువకు నీరు విడదల చేయడం ఇదే తొలిసారి. భారీ వర్షాల కురుస్తాయన్న వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా ఉమ్మడి కృష్ణాజిల్లాలో విద్యాసంస్థలకు బుధవారం సెలవు ప్రకటించారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఏటా వేల సంఖ్యలో మిస్సింగ్ కేసులు

న్యూఢిల్లీ, జూలై 26 : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో బాలికలు, మహిళల అదృశ్యంపై కేంద్ర ప్రభుత్వం కీలక విషయాలు వెల్లడించింది. రాజ్యసభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో ఏటా వేల సంఖ్యలో బాలికలు, మహిళలు అదృశ్యమవుతున్నారని హోంశాఖ వెల్లడించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో గత మూడేళ్లలో 72,767మంది అదృశ్యం అయినట్లు పార్లమెంట్‌కు నివేదించింది. వీరిలో 15,994 బాలికలు, 56,773 మంది మహిళలు ఉన్నట్టు తెలిపింది. జాతీయ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లెక్కల ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో మహిళలు అదృశ్య మవుతున్న కేసులు ఏటేటా పెరుగుతున్నాయని కేంద్రంనివేదికలో వెల్లడించింది.

### మూడేళ్లలో ఏపీలో..

2019 నుంచి 2021 వరకు మూడేళ్లలో ఏపీలో మొత్తం 7,928 మంది బాలికలు, 22,278 మహిళలు అదృశ్యమయ్యారని పేర్కొంది.
2019లో 2,186 మంది బాలికలు, 6,252 మంది మహిళలు
2020లో 2,374 మంది బాలికలు, 7,057 మంది మహిళలు
2021లో 3,358 మంది బాలికలు... 8,969 మంది మహిళలు అదృశ్యం అయినట్లు తెలిపిన కేంద్ర హోంశాఖ

### మూడేళ్లలో తెలంగాణలో..

2019 నుంచి 2021 వరకు మూడేళ్లలో తెలంగాణలో 8,066 మంది బాలికలు, 34,495 మహిళలు అదృశ్యం అయ్యారని కేంద్రం తెలిపింది.
2019లో 2,849 మంది బాలికలు, 10,744 మంది మహిళలు
2020లో 2,232 మంది బాలికలు, 10,917 మంది మహిళలు
2021లో 2,994 మంది బాలికలు, 12,834 మంది మహిళలు అదృశ్యం అయ్యారని కేంద్రం వెల్లడించింది.

## బాహుబలిలో కుంతల రాజ్యం..

ఒంగోలు:, జూలై 26 (మనం న్యూస్): బాహుబలి సినిమాలో కుంతల రాజ్యం చూశాం.. జగనన్న పాలనలో గుంతల రాజ్యం చూస్తున్నామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. యువగళం పాదయాత్రలో భాగంగా ఒంగోలులో ఏర్పాటు చేసిన బహిరంగసభలో లోకేశ్ మాట్లాడుతూ.. జగనన్న ఒక్క గుంత కూడా పూడ్చలేకపోతున్నారని విమర్శించారు.''జగన్‌కు ప్రజాస్వామ్య బద్ధంగా పాలన చేయడం తెలీదు. ఆయనొక అద్భుతమైన కటింగ్, ఫిటింగ్ మాస్టర్. జగన్ దగ్గర రెండు బటన్లు ఉంటాయి.. బల్లపైన బ్లూ బటన్, బల్లకింద రెడ్ బటన్. భారత దేశంలో 100 సంక్షేమ పథకాలు కట్ చేసిన ఏకైక సీఎం జగన్. మహిళలకు జగన్ ఇచ్చిన ఏ హామీ నెరవేర్చలేదు. మహిళల కన్నీరుతుడిచే బాధ్యత టీడీపీ తీసుకుంటుంది. చంద్రబాబు హయాంలో గ్యాస్ సిలిండర్ ధర రూ.650 ఉంటే.. ఇప్పుడు రెట్టింపయ్యింది. టీడీపీ ప్రభుత్వం రాగానే యువతకు 20లక్షల ఉద్యోగాలు ఇస్తాం. రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే ఏపీ మూడో స్థానంలో ఉంది. కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే ఏపీ రెండో స్థానంలో ఉంది. నిధులు, విధులు లేని కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు. బడుగు, బలహీన వర్గాలంటే సీఎం జగన్‌కు చిన్నచూపు. జగన్ పేదల పక్షపాతి కాదు. రైతులకు రుణ మాఫీ చేసింది టీడీపీనే. సంక్షేమాన్ని భారతదేశానికి పరిచయం చేసింది టీడీపీ. పేదలకు సీఎం జగన్ చేసిందేమీ లేదు. పేదలకిచ్చిన 3లక్షల ఇళ్ల పట్టాలను వెనక్కి లాక్కున్నారు. నాలుగేళ్లలో జగన్ పూర్తి చేసిన ఇళ్లు 9,500 మాత్రమే. చంద్రబాబు హయాంలో 3లక్షల ఇళ్లు పూర్తి చేశాం. 3లక్షల ఇళ్లు కట్టాలంటే జగన్ వంద జన్మలు ఎత్తాలి'' అని లోకేశ్ అన్నారు.

## బీజేపీ, జనసేన పొత్తు కొనసాగుతుంది

- బీజేపీ చీఫ్ పురందేశ్వరి

అమరావతి, జూలై 26 (మనం న్యూస్): బీజేపీ, జనసేన పొత్తు కొనసాగుతుందని ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి మరోసారి స్పష్టం చేశారు. రాజమండ్రిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. జనసేనతో పొత్తు ఇవాళే కాదు, రేపు కూడా ఉంటుందని తేల్చి చెప్పారు. అయితే.. మిగిలిన పార్టీలతో పొత్తుపై కేంద్ర నాయకత్వం నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. బీజేపీ, జనసేన ఉమ్మడి సీఎం అభ్యర్థిని కేంద్ర కమిటీ నిర్ణయిస్తుందన్నారు. పార్టీ అధిష్టానం ఎక్కడి నుంచి పోటీ చేయమంటే.. అక్కడి నుంచే తాను పోటీ చేస్తానని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాటం చేయడమే తమ లక్ష్యమని వెల్లడించారు.

## మోదీ సర్కార్‌పై అవిశ్వాస తీర్మానం..

న్యూఢిల్లీ, జూలై 26 : మణిపూర్ అంశంపై ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వంపై లోక్‌సభలో అవిశ్వాస తీర్మానం పెట్టాలని కోరుతూ కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) బుధవారం నోటీసులు సమర్పించాయి. ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆమోదించారు. స్పీకర్ ఇప్పుడు చర్చ తేదీని త్వరలో ప్రకటిస్తారు. లోక్‌సభలో కాంగ్రెస్ డిప్యూటీ లీడర్ గౌరవ్ గొగోయ్ లోక్‌సభ సెక్రటరీ జనరల్ కార్యాలయానికి నోటీసు ఇచ్చారు. అవిశ్వాస తీర్మానం కోసం ప్రత్యేక నోటీసును భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఫ్లోర్ లీడర్ నాగేశ్వర్ రావు స్పీకర్‌కు సమర్పించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు నేతత్వంలో బీఆర్ఎస్ ఉన్న సంగతి తెలిసిందే. అవిశ్వాస తీర్మానం సభా వేదికపై ప్రభుత్వ మెజారిటీని సవాలు చేయడానికి ప్రతిపక్షాన్ని అనుమతిస్తుంది. తీర్మానం ఆమోదించబడితే, ప్రభుత్వం రాజీనామా చేయాల్సి ఉంటుంది. మణిపూర్‌లో జరిగిన హింసాకాండను ఉపయోగించి బీజేపీ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజు నుంచి మణిపూర్‌లో జరిగిన హింసాకాండపై ప్రధాని మోడీ మాట్లాడాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జూలై 20న ప్రారంభమయ్యాయి. మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండపై ప్రధాని మోడీ సభలో మాట్లాడాలని డిమాండ్ చేస్తున్న ప్రతిపక్ష నేతలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా మంగళవారం మండిపడ్డారు. మణిపూర్! మణిపూర్ నినాదాల మధ్య అమిత్ షా మాట్లాడుతూ.. 'ఇప్పుడు ఎవరు నినాదాలు చేస్తున్నా, వారికి ప్రభుత్వంపై లేదా సహకారంపై ఆసక్తి లేదు. వారికి దళితులపై లేదా మహిళల సంక్షేమంపై ఆసక్తి లేదు.. నేను పునరుద్ఘాటించాలనుకుంటున్నాను. ఏ రకమైన సుదీర్ఘ చర్చకైనా నేను సిద్ధంగా ఉన్నాను.' అని అమిత్ షా పేర్కొన్నారు. మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన వీడియో వైరల్‌గా మారిన నేపథ్యంలో పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జులై 20న ప్రారంభమయ్యాయి. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభానికి ఒకరోజు ముందు అంటే జూలై 19న మే 4న వీడియో వైరల్‌గా మారింది.

## దేశ ప్రజలకు హామీ ఇస్తున్నా..

న్యూఢిల్లీ, జూలై 26 : బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ మూడోసారి కూడా అధికారంలోకి వస్తుందని.. ఆ సమయంలో భారత్ ప్రపంచంలోనే మూడో ఆర్థికశక్తి ఘనతను సాధిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తంచేశారు. గతంలో ఎన్నడూ ఊహించని రీతిలో భారత్ ఎన్నో విజయాలు సాధిస్తోందన్న ఆయన.. భారత్ అభివృద్ధి ప్రయాణం ఆగదన్నారు. మంగళవారం ఢిల్లీ ప్రగతి మైదాన్‌లో అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దిన ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ కమ్ కన్వెన్షన్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు. 'జీ-20' శిఖరాగ్ర సదస్సుకు వేదిక కానున్న ఈ కన్వెన్షన్ సెంటర్‌కు 'భారత్ మండపం'గా నామకరణం చేశారు. ప్రజాస్వామ్యానికి భారత్ మాతృమూర్తి అనే విషయాన్ని యావత్ ప్రపంచం అంగీకరిస్తోంది. కొత్తగా నిర్మించిన 'భారత్ మండపం' మన దేశ సత్తాను ప్రపంచానికి చాటి చెబుతుంది. సమావేశాల టూరిజానికి 'భారత్ మండపం' ఊతమిస్తుంది. దేశంలో అభివృద్ధి ప్రాజెక్టులను అడ్డుకునేందుకు కొన్ని వ్యతిరేక శక్తులు ప్రయత్నిస్తున్నాయి. గతంలో ఎన్నడూ ఊహించని రీతిలో భారత్ ఎన్నో విజయాలు సాధిస్తోంది. ఉన్నతంగా ఆలోచించండి, గొప్ప కలలను కనండి, అందుకు తగినట్లుగా కార్యాచరణను ఆచరించండి' అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఏ ఒక్క భారతీయుడు కూడా పార్లమెంటు నూతన భవనాన్ని గొప్పగా చెప్పుకోకుండా ఉండలేరని మోదీ అన్నారు. పని చేసే విధానాన్నే కాకుండా పని వాతావరణాన్ని మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద మ్యూజియం త్వరలో ఢిల్లీలో ఏర్పాటు కాబోతోందన్నారు. 2014లో ఢిల్లీ ఎయిర్‌పోర్టు ప్రయాణికుల సంఖ్య 5కోట్లు ఉండగా.. ఇప్పుడది రూ.7.5కోట్లకు పెరిగిందని గుర్తు చేశారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ మూడోసారి అధికారంలోకి వస్తుందని.. అదే సమయంలో భారత్ ప్రపంచంలోనే మూడో ఆర్థికశక్తిగా ఘనతను సాధిస్తుందన్నారు. భారత్ అభివృద్ధి ప్రయాణం ఆగదని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. భారత్ అధ్యక్షతన జరుగుతోన్న ప్రతిష్ఠాత్మక 'జీ-20' శిఖరాగ్ర సదస్సుకు ప్రగతి మైదాన్లో ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ కమ్ కన్వెన్షన్ సెంటర్ వేదిక కాబోతోంది. ఈ వేదికకు భారత్ మండపంగా నామకరణం చేశారు. ఢిల్లీలో 123 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు రూ.2,700 కోట్ల వ్యయంతో ఈ కన్వెన్షన్ సెంటర్‌ను అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దారు. సెప్టెంబర్‌లో జరిగే జీ20 సదస్సుకు ఆయా దేశాధినేతలతో పాటు భారీ సంఖ్యలో విదేశీ ప్రతినిధులు హాజరు కానున్నారు. జీ20 సదస్సు ప్రారంభ వేడుకకు కేంద్ర కేబినెట్ మంత్రులతో పాటు పారిశ్రామిక, సినీ తదతర రంగాలకు చెందిన దాదాపు 3వేల మందికి పైగా అతిథిలు హాజరయ్యే అవకాశం ఉంది. విపక్షాలు ఎన్ని పొత్తులు పెట్టుకున్నా ప్రజాభిమానం తిరస్కరించిన ముఖాలు మాత్రం అలాగే ఉంటాయన్నారు. ప్రతిపక్షాలపై దాడి చేస్తూ, నెగెటివ్ ఆలోచనాపరులు దాని నిర్మాణాన్ని ఆపడానికి చాలా ప్రయత్నాలు చేశారని.. కానీ అవేవీ ఫలించలేదని అన్నారు. వారు కోర్టుల చుట్టూ కూడా తిరిగారు.. కానీ భారతదేశ ప్రజలు దానిని పూర్తి చేశారు. విధి నిర్వహణలో కూడా అనేక ఆటంకాలు ఎదురయ్యాయని గుర్తు చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల తర్వాత రికార్డు స్థాయిలో మూడోసారి కూడా మన ప్రభుత్వం ఏర్పాటు కాబోతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. విపక్షాలు ఎన్ని పొత్తులు పెట్టుకున్నా ప్రజాభిమానం తిరస్కరించిన ముఖాలు మాత్రం అలాగే ఉంటాయన్నారు. ఈ ఉదయం ఆయన క్యాంపస్లో వేద మంత్రోచ్ఛారణలతో ప్రార్థనలు చేశారు.

## ఇది నా హక్కులకు భంగం

న్యూఢిల్లీ, జూలై 26 : మణిపూర్ హింసపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్లమెంటులో వివరణ ఇవ్వాలని విపక్ష సభ్యులు ఉభయ సభల్లో పట్టుబడుతున్నారు. ఈ క్రమంలో రాజ్యసభలో మాట్లాడుతున్న క్రమంలో మైక్ కట్ చేయడం పట్ల కాంగ్రెస్ అధ్యక్షుడు, విపక్షనేత మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అది తన ఆత్మాభిమానాన్ని సవాలు చేయడమేనన్న ఆయన.. ఛైర్మన్ అనుమతితో మాట్లాడుతున్నప్పటికీ మైక్ కట్ చేయడం తనను అవమానించడమేనన్నారు. బుధవారం ఉదయం ఎగువసభ ప్రారంభమైన తర్వాత మాట్లాడిన మల్లికార్జున ఖర్గే.. పలు అంశాలను సభ దృష్టికి తీసుకువస్తున్నాని చెప్పారు. 267కింద 50మంది నోటీసులు ఇచ్చినప్పటికీ పార్లమెంటులో మాట్లాడేందుకు నాకు అవకాశం రాలేదు. కనీసం నేను మాట్లాడేటప్పుడైనా.. అది పూర్తికాకుండానే నా మైక్‌ను ఆఫ్ చేశారు. ఇది నా హక్కులకు భంగం కలిగించడమే. ఇది నాకు అవమానకరమే. వాళ్లు నా ఆత్మగౌరవాన్ని సవాలు చేశారు. ఒకవేళ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ సభ నడుస్తుందనుకుంటే.. అది ప్రజాస్వామ్యం కాదనే నేను భావిస్తా' అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. బుధవారం సభలో చోటుచేసుకున్న వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ అధికార పక్షం తీరుపై మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత అలా మాట్లాడిన వెంటనే విపక్షసభ్యులు ఆయనకు మద్దతుగా నిలిచి నినాదాలు చేశారు. దీంతో అధికార పార్టీ సభ్యులు కూడా 'మోదీ మోదీ' అంటూ ప్రతి నినాదాలు చేయడంతో సభ మొత్తం గందరగోళంగా మారింది. ఈ నేపథ్యంలో సభను క్రమపద్ధతిలోకి తీసుకురావాలని విపక్షనేత ఖర్గేతో పాటు సభాపక్షనేత పీయూష్ గోయల్‌కు ఛైర్మన్ జగ్దీప్ ధన్ఖడ్ విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ ఇరుపక్షాల సభ్యుల నినాదాలతో ఎగువసభ హోరెత్తిపోవడంతో సభను కొద్దిసేపు వాయిదా వేశారు. మణిపూర్ అంశం పార్లమెంట్‌ను కుదిపేస్తోంది. దానిపై చర్చకు సిద్ధమేనని కేంద్రం చెబుతుండగా.. ప్రధాని మోదీ ప్రకటన చేయాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి. దాంతో ఉభయ సభల్లో ప్రతిష్టంభన కొనసాగుతోంది. ఈ క్రమంలో విపక్షాలు తమ విలువైన సహకారాన్ని అందించాలంటూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన అభ్యర్థనకు బదులుగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే లేఖ రాశారు. అమిత్ షా మాటలకు, చేతలకు పొంతన ఉండదని విమర్శలు చేశారు. 'మీ దగ్గరి నుంచి వచ్చిన లేఖ వాస్తవరూపంలో ఉన్నది కాదు. అందులోని పదాలకు, మీ చేతలకు ఎంతో తేడా ఉంటుంది. ప్రభుత్వం అసహనంతో ఉంది. పార్లమెంట్‌లో దాని అభిప్రాయాలను రుద్దాలని చూస్తోంది. మణిపూర్‌పై ప్రధాని మోదీ ప్రకటన చేయాలని మేం కోరుతున్నాం. దాని తర్వాత చర్చ జరగాలి' అని ఖర్గే ఆ లేఖలో స్పష్టం చేశారు. గత కొంతకాలంగా మణిపూర్‌లో జాతుల మధ్య వైరం నడుస్తోంది. ఈ క్రమంలో ఇద్దరు మహిళలపై జరిగిన అమానుష దాడికి సంబంధించిన వీడియో ఒకటి వైరల్ అయింది. అది దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది. ఇక మే నెల ప్రారంభం నుంచి అక్కడ జరుగుతోన్న ఘర్షణల్లో దాదాపు 150 మంది మృతి చెందారు.

## వైఎస్ఆర్‌సీపీని వీడేది లేదు

(మొదటిపేజీ తరువాయి)

వైయస్ఆర్సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ స్పష్టంచేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ దివంగత వైయస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా తనకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. ఆయన తనయుడు సీఎం జగన్మోహన్‌రెడ్డి కూడా అదేవిధంగా తనకు ఎంతో ప్రాముఖ్యతను ఇస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తల మనోభావాలు దెబ్బతింటున్నాయనే బాధతోనే ఎంపీ పదవికి రాజీనామా చేసి అసెంబ్లీకి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని చెప్పానని వివరించారు. ఇది బాధాకరమైన విషయమన్నారు. ఈ అంశంపై మీడియా ద్వారా ముఖ్యమంత్రికి క్షమాపణ చెబుతున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో అన్ని అంశాలను పరిగణలోనికి తీసుకుని పార్టీ కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా మంచి నిర్ణయం తీసుకుంటామని అధిష్టానం చెప్పిందని వెల్లడించారు. నియోజకవర్గంలో పరిపూర్ణమైన సర్వేలు జరిగాక సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని అధిష్టానం హామీ ఇచ్చిందన్నారు. అంతవరకు పార్టీ అభివృద్ధికి పాటుపడాలని సూచించిందని తెలిపారు. పార్టీ నిర్ణయం మేరకు ఇక్కడ పని చేస్తానన్నారు. నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త పార్టీ కోసం పనిచేయాలని కోరారు. కార్యకర్తల్లో ఎవరికి అన్యాయం జరిగినా అండగా ఉంటానన్నారు. పార్టీ నిర్మాణం, ఓదార్పు యాత్రలో తాను ప్రముఖ పాత్ర పోషించానన్నారు. త్వరలోనే తమ పార్టీ అధిష్టానం మంచి నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఇంతటితో ఈ ఎపిసోడ్‌ను ముగించాలని మీడియాకు బోస్ విజ్ఞప్తి చేశారు.

## మరింత సులభంగా ప్రభుత్వ వైద్యసేవలు

(మొదటిపేజీ తరువాయి)

సులభంగా ప్రభుత్వ వైద్యసేవలు అందుతున్నాయని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో వైద్యసేవలపై మరింత పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం అమలవుతున్న తీరు, ఓపీ సేవలపై ప్రజల నుంచి అభిప్రాయాల సేకరణకు ఒక వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు చెప్పారు. రక్తహీనత సమస్యను అధిగమించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామాల్లో ప్రజలకు ఫ్యామిలీ డాక్టర్లు అవగాహన కల్పించాలన్నారు. బీపీ, షుగర్ వంటి అసాంక్రమిక వ్యాధులపై రాష్ట్రవ్యాప్తంగా మరోసారి పూర్తిస్థాయి సర్వే చేపట్టాలని సూచించారు. గత ఏడాది ప్రారంభించిన ఎన్సీడీ (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) సర్వేలో భాగంగా మొత్తం జనాభాలో ఏకంగా 82.47 శాతం మందికి పరీక్షలు చేసినట్లు అధికారులు తెలిపారు. ఎన్సీడీ బాధితులకు ఫ్యామిలీ డాక్టర్ ద్వారా చికిత్స కూడా అందిస్తున్నామని వివరించారు. తాజాగా మరోసారి సర్వే చేపట్టాలని, సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ఈ సర్వే ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం జిల్లాల నోడల్ ఆఫీసర్లు తప్పనిసరిగా క్షేత్రస్థాయికి వెళ్లి ఓపీలతోపాటు ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించాలన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, జె.నివాస్, డాక్టర్ రామిరెడ్డి పాల్గొన్నారు.

## ఉపాధి, శిక్షణపై విస్తృత అధ్యయనం

(మొదటిపేజీ తరువాయి)

వియత్నాం పర్యటన ముగి సింది. యువతకు ఉపాధి, పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడులు, వృత్తి విద్య, శిక్షణపై అధ్యయనమే లక్ష్యంగా దక్షిణ కొరియా, వియత్నాం దేశాలలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పది రోజుల పర్యటించారు. ఈ పర్యటనలో చివరి రోజైన హోచిమిన్ సిటీలోని సైగాన్ హైటెక్ ఇండ్రస్టియల్ పార్క్‌లో ఉన్న అంతర్జాతీయ ఎల్రక్టానిక్స్ ట్రైనింగ్ సెంటర్‌ను అధికారుల బృందంతో కలసి సందర్శించారు. పార్కును తీర్చిదిద్దిన తీరు, టెక్నాలజీ అంశాలపై సైగాన్ హైటెక్ పార్కు అధ్యక్షుడు న్గుయెన్ అన్హ్‌థీని అడిగి తెలుసుకున్నారు. ఏపీలో పెట్టుబడులకు అవకాశాలున్న రంగాలపై ప్రతినిధులతో చర్చించారు. పెద్దఎత్తున యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం ఆంధ్రప్రదేశ్‌లో శిక్షణ కేంద్రాల ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నట్లు మంత్రి చెప్పారు. వాణిజ్యం, పెట్టుబడులు, వృత్తి శిక్షణలో సహకారం, అవకాశాలపై మన అధికారుల బృందం అధ్యయనం చేసింది. వియత్నాంలోని అతిపెద్ద సీఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ 'మోవి'ని మంత్రి బుగ్గన సందర్శించారు. సాల్మన్ ఫిష్ (మాఘ చేప), ట్యూనా ఫిష్ (తూర చేప)లను శుద్ధి చేసే యూనిట్లోని టెక్నాలజీని అడిగి తెలుసుకున్నారు. డాంగ్ నై ప్రావిన్స్ వైస్ చైర్మన్‌తో ఆర్థిక మంత్రి బుగ్గన సమావేశమై. ఏపీలో పర్యటించాలని వైస్ చైర్మన్‌ను ఆహ్వానించారు.

## రామకుప్పం ఎస్ఐగా భాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్



రామకుప్పం, జూలై 26, మనం న్యూస్ : రామకుప్పం నూతన ఎస్.ఐ గా శ్రీనివాస్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు ఈయన రొంపిచెర్ల మండలం నుండి బదిలీపై వచ్చి రామకుప్పం మండల ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు ఇక్కడ పనిచేస్తున్న బి. కృష్ణయ్య 2023 ఫిబ్రవరి 2 వతేది పదవి బాధ్యతలు చేపట్టి 6 నెలలు పనిచేసి రొంపిచర్ల ఎస్.ఐగా బదిలీపై వెళ్లారు.

## తిరుత్తణి సుబ్రహ్మణ్యం స్వామిని దర్శించుకున్న ట్రస్ట్ బోర్డు సభ్యులు



శ్రీకాళహస్తి, జూలై 26, మనం న్యూస్: తిరుతణి కొండపైన వెలసిన అరుళ్మిగు సుబ్రమణ్య స్వామి వారిని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాలకమండలి సభ్యులు బుధవారం దర్శించుకున్నారు. వీరికి సుబ్రహ్మణ్యం స్వామి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికి తీర్థప్రసాదలను అందజేశారు.

## రోడ్డుపై నాటు వేసిన టీడీపీ నేతలు



కుప్పం, జూలై 26, మనం న్యూస్ : కుప్పంలో అభివృద్ధి గురించి మాట్లాడే స్థానిక వైసీపీ నాయకులు ముందుగా రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను పూడ్చాలని స్థానిక టీడీపీ నాయకులు తెలిపారు. కుప్పం రోడ్లు గుంతలలో వర్షానికి నీరు నిండి చెరువులను తలపిస్తున్నాయని, పూల మార్కెట్ సమీపంలో రహదారిలో ఏర్పడ్డ గుంతలలో వరి నాటును నాటి నిరసన తెలిపారు. కుప్పం నియోజకవర్గ పర్యటనలో ఉన్న మంత్రి మొదటగా రహదారులపై ఏర్పడ్డ గుంతలను పూడ్చాలని వారు కోరారు. అభివృద్ధి అనేది చంద్రబాబు నాయుడు ప్రభుత్వం లొనే జరిగిందని గత నాలుగు సంవత్సరాలుగా అభివృద్ధి ఏమి జరగ లేదని గుంతలకు మన్ను వేసే పరిస్థితి కూడా ఈ ప్రభుత్వం లేదని ఆరోపించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు

### తిరుపతి జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగా

## కేతారి రాధాకృష్ణ, ఎస్. పురుషోత్తం రెడ్డి



తిరుపతి, జూలై 26, మనం న్యూస్: తిరుపతి జిల్లా ఆటో యూనియన్ ప్రధమ మహాసభ 2వ రోజు నూతన కమిటీని 31 మందితో ఏఐటి యు సి జిల్లా కార్యదర్శి కేదారి రాధాకృష్ణ ప్రకటించారు అధ్యక్షులు ఎస్ .పురుషోత్తం రెడ్డి. (నారాయణ వనం) ఉపాధ్యక్షులు. నారాయణ (గూడూరు). ప్రమీల. (తిరుపతి) ప్రధాన కార్యదర్శి ఎన్.శివ (తిరుపతి). సహాయ కార్యదర్శి శ్రీనివాసులు .(చంద్రగిరి )ఎం. వెంకటేష్ (తిరుపతి). కోశాధికారి .కంబాల సూరి (తిరుపతి)మిగిలిన వారిని జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఈ మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగినది నూతనఅధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాలు పోటీపడి పెట్రోల్ డీజిల్ సిఎన్జి గ్యాస్ ధరలపై చెస్ చార్జీలు పేరుతో ట్రాన్స్పోర్ట్ కార్మికులను దోచుకుం టున్నాయి తక్షణమే ధరలను నియంత్రించి ఆటో కార్మికులను ఆదుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని రాబోవు ఎన్నికల్లో ఈ ప్రభుత్వాలకు గుణపాఠం చెబుతా మని హెచ్చరించారు.

## ఫ్రీ లెఫ్టుల పనులను పరిశీలించిన కమిషనర్, డిప్యూటీ మేయర్



తిరుపతి కార్పొరేషన్, జూలై 26, మనం న్యూస్ : తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో మ్యూజిక్ కళాశాల, టౌన్ క్లబ్ ఫ్రీ లెఫ్టుల వద్ద చేపట్టిన సుందరీకరణ పనులను బుధవారం తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి పరిశీలించారు. భాలాజీ కాలనీ సర్కిల్ మ్యూజిక్ కళాశాల ఫ్రీ లెఫ్ట్ వద్ద ఏర్పాటు చేస్తున్న సంగీత వాయిద్య పరికరాలను పరిశీలించి తగు సూచనలు జారీ చేసారు. టిటిడి సంగీత కళాశాల ప్రక్కన సంగీతానికి ప్రతిబంబించే సంగీత వాయిధ్య పరికరాలను వుంచడం ద్వారా ప్రజల్లో సంగీత భావన పెంపొందించ వచ్చానే భావనతో ఏర్పాటు చేయడం జరుగుతున్నదన్నారు. అక్కడే క్యాంపస్ స్కూల్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన ఐలాండ్ లో కూడా గ్రీనరిని పెంపొందించి, పౌంటెన్ ఏర్పాట్లకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలన్నారు. అదేవిధంగా టౌన్ క్లబ్ సర్కిల్ ఫ్రీ లెఫ్టులో గోడపై అతిపెద్ద అలిపిరి గాలి గోపురం చిత్రాన్ని వేయించడం జరిగిందన్నారు. ఫ్రీ లెఫ్టుల వద్ద పనులను త్వరగా పూర్తి చేయాలని కమిషనర్ హరిత ఆదేశాలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, హనుమంత్ నాయక్, కో ఆప్షన్ సభ్యులు ఇమామ్ సాహేబ్, మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రా మిరెడ్డి, డిఈ రవీంధ్ర రెడ్డి పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయ భవనాలను ప్రారంభించిన మంత్రి







కుప్పం, జూలై 26, మనం న్యూస్ : కుప్పం మండలం సంబంధించి పల్లె బాటలో గ్రామ సచివాలయ భవనాలను ప్రారంభించి నారు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్యమంత్రి చేస్తున్న అభివృ ద్ధి, అందిస్తున్న సంక్షేమ పథకాలను కుప్పం నియోజకవర్గంలోని ప్రతి గడపకు చేరవేస్తాంమనిసచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు చేర వేస్తున్నాం కరోనా సంక్షోభం సమయంలో వైద్యంతో పాటు సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్య మంత్రిదే అన్నారు నడుమూరు, మల్లానూరు లలో ఒక్కొక్కటి రూ. 25. 00 లక్షలతో, మల్లనూరు -2, మంగళదొడ్డి నందు ఒక్కొక్కటి రూ.40. 00 లక్షల అంచనా వ్యయంతో గ్రామ సచివాలయ భవనాలను మంత్రి ప్రారంభించారుఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డెప్ప, ఎం ఎల్ సి లు భరత్, సిపాయిసుబ్రహ్మణ్యం,టిటిడి బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్, రెస్కో ఛైర్మన్ సెంధిల్ కుమార్, కుప్పం మున్సిపల్ ఛైర్మన్ డా. సుధీర్ రెడ్డి, రాష్ట్ర వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ వనిత,జెడ్ పి సి ఈ ఓ ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి అశ్విని, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు తది తరులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలలో మంత్రి మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలోని ప్రతి పల్లెకు, ప్రతి ఇంటికి వచ్చి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని, సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరవేస్తున్నామని తెలిపారు. కరోనా సమయంలో దాదాపు రెండు సంవత్సరాలు మన రాష్ట్రంతో పాటు ప్రపంచం సంక్షోభంలో ఉన్నప్పుడు అవసరమైన మందులు, టీకాలను, వైద్య సదుపాయాలను రాష్ట్ర ప్రజలకు అందించడంతో పాటు, సంక్షేమ క్యాలెండర్ లో తెలిపిన ప్రకారం అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా వంటి పథకాలను క్రమం తప్పకుండా అందించి పేదలు ఆర్థికంగా నిలదొక్కుకోనేలా చేసిన ఘనత ముఖ్యమంత్రిదేనని తెలిపారు. కులం, మతం, ప్రాంతం చూడకుండా పేదరికం అర్హతగా పెన్షన్లు, పేదలందరికీ ఇల్లు వంటి పథకాలను అందిస్తూ 99 శాతం ఎన్నికల హామీలను ముఖ్యమంత్రి నెరవేర్చారని తెలిపారు. రాబోయే కాలంలో రాష్ట్రంలో ఇల్లులేని నిరుపేద ఉండకూడదని, పక్కా గృహాలను నిర్మించడంలో భాగంగా దాదాపు 31.50 లక్షల ఇళ్ల పట్టాలను మహిళల పేరుతో ఇవ్వడంతో పాటు దాదాపు 24 లక్షల ఇళ్ళు మంజూరు చేసు కున్నామని, అందు లో 6 లక్షల ఇళ్ళు పూర్తి చేసు కున్నా మన్నారు. విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వపాఠశాలలలో అవస రమైన తరగతి గదులు, లైట్ లు, బెంచ్ లు, మరుగుదొడ్లు వంటి పూర్తి మౌలిక సదుపాయాలు అందించడంతో పాటు కార్పొరేట్ స్కూల్ లకు ధీటుగా 3వ తరగతి నుండే ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం అందించి బాహ్య ప్రపంచంలో పోటీని తట్టుకుని నిలబడలేలా తీర్చి దిద్దడం జరుగుతున్నదన్నారు. జగనన్న గోరుముద్ద ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం జరుగుతున్నదన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో ఆరోగ్య శ్రీ ద్వారా ప్రైవేట్ నెట్ వర్క్ ఆసుపత్రులలో పూర్తి ఉచితంగా వైద్యం అందించడం జరుగుతున్నదని, రాష్ట్రం లో ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కళాశాల నిర్మాణానికి ముఖ్యమంత్రి శ్రీకారం చూట్టారని, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న డాక్టర్ లు, పారా మెడికల్ పోస్ట్ లను భర్తీ చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 3 నెలల కాలంలోనే ముఖ్యమంత్రి సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా దాదాపు 4 లక్షల ఉద్యోగాలను కల్పించడం జరిగిందన్నారు.

## కర్ణాటక సత్రాల అభివృద్ధి పనుల పురోగతిపై ఈవో సమీక్ష



తిరుమల,జూలై 26, మనం న్యూస్: తిరుమలలోని కర్ణాటక సత్రాల అభివృద్ధి పనుల పురోగతిపై టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి, కర్ణాటక రాష్ట్ర రవాణా, దేవాదాయ శాఖల మంత్రి రామలింగారెడ్డితో కలిసి బుధవారం అన్నమయ్య భవన్లో సమీక్ష నిర్వహించారు. ముందుగా టీటీడీ చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పనుల పురోగతిని తెలియజేశారు. ఈ ఏడాది డిసెంబర్లోగా పనులు పూర్తవుతాయని వివరించారు. కర్ణాటక స్టేట్ ఛారిటీస్ ప్రతినిధులు తమ డిజైనతో పాటు బ్లాక్ ఎ,బి భవనాలు, కల్యాణ మండపంలో గల గదుల వివరాలతో కూడిన ప్రణాళికను తెలియజేశారు. షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తి చేసేందుకు అవసరమైన డిజైన్లను సకాలంలో అందించాలని కర్ణాటక రాష్ట్ర అధికారులను టీటీడీ ఈవో కోరారు. ఎలాంటి ఆలస్యం చేయకుండా టీటీడీకి అవసరమైన సమాచారం అందించాలని కర్ణాటక మంత్రి తమ ఎండోమెంట్ అధికారుల బృందాన్ని ఆదేశించారు. కర్ణాటక ప్రభుత్వం 2021 డిసెంబర్ 27న రూ.220 కోట్ల వ్యయంతో కర్ణాటక సత్రాల అభివృద్ధి కోసం తిరుమలలో గల స్థలాన్ని టీటీడీకి అప్పగించింది. ఈ భవనంలో మొత్తం 242 గదులతో రెండు బ్లాకులు, 12 డార్మిటరీలు, ఒక కల్యాణమండపం, ఒక సూట్ బ్లాక్, 86 గదులతో కూడిన పాత బ్లాక్ ఉన్నాయి. ఈ సమీక్షలో కర్ణాటక దేవాదాయ శాఖ కార్యదర్శి రాజేంద్ర కటారియా, కమిషనర్ డాక్టర్ బసవరాజ్ తో కూడిన అధికారుల బృందం,టీటీడీ డిఇ ఎలక్ట్రికల్ రవిశంకర్ రెడ్డి, డెప్యూటీ ఇఈ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేతలు నిజాయితీ ఓటరు జాబితాపై నిఘా ఉంచాలి

- మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులు



రామకుప్పం, జూలై 26, మనం న్యూస్ :రామకుప్పం మండలంలో ఓటరు జాబితా అవకతవకులు లేకుండా జాగ్రత్త పడాలని బుధవారం రామకుప్పంలో జరిగిన టి.డి.పి ఎన్నికల కమిటి జాగ్రత్త పడాలని నియోజకవర్గ టి.డి.పి ఇన్ చార్జ్ మునిరత్నం మాజీ ఎమ్మెల్సీ జి. శ్రీనివాసులు మాజీ సి. ఎం వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ సూచించారు రానున్న ఎన్నికల్లో నిజమైన ఓటర్లను గుర్తించి నమోదు చేసి చంద్రబాబు నాయుడు లక్ష్య ఓటర్లు మెజార్టీ లక్ష్యంతో గెలిపించాలన్నారు ముఖ్యంగా జీరో డోర్ నంబర్‌లలో ఉన్న ఓటర్లు, దొంగ ఓట్లు నమోదు, టీడీపీ సానుభూతి పరుల ఓట్ల తొలగింపు వంటి వాటిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీ ఎల్ ఓ ల ఇంటింటి సర్వేలో బీఎల్ఏలు తప్పక పాల్గొలన్నారు. ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు పై ఎటువంటి అనుమానాలు వచ్చినా వెంటనే అధికారుల దృష్టికి, పార్టీ అధిష్టానం దృష్టికి తెలియజేయాలాన్నారు అదేవిధంగా గ్రామ స్థాయిలో భవిష్యత్‌కు భరోసపై ప్రజలకు భరోసా కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వా మి, పార్టీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆనంద రెడ్డి, నరసింహులు మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి గంటలగౌడు మనోహర్ రఘు భూత్ కన్వీనర్లు కో ఆర్డినేటర్లు బి. ఎల్. ఓ లు తదితరులు పాల్గొన్నారు

## పివికెఎన్‌లో యోగా డిప్లొమా సర్టిఫికెట్ల ప్రధానోత్సవం







చిత్తూరు, జూలై 26, మనం న్యూస్: రోజువారీ జీవన విధానాన్ని సరైన దారిలో ముందుకు తీసుకువెళ్లాడానికి యోగా తోడ్పడుతుందని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు. బుధవారం స్థానిక పి వి కె ఎన్ ప్రభుత్వ కళాశాలలో డిప్లొమా ఇన్ యోగా సర్టిఫికేట్ ల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ క్రమశిక్షణ, ఆరోగ్యం, మంచి నడవడిక నేర్చుకోవడంలో యోగా దోహదపడుతుందన్నారు. త్వరలో వారానికి ఒక కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. పి వి కె ఎన్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డా. పి.జీవనజ్యోతి మాట్లాడుతూ యోగా నేర్చుకోవడం ఒక దివ్యమైన విధానమని, అటువంటి యోగా శిక్షణ పివికెఎన్ కళాశాలలో నిర్వహిస్తుండడం చాలా గర్వకారణం అన్నారు. యోగా అసోసియేషన్ ఆఫ్ చిత్తూరు వ్యవస్థాపక కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ యోగా అసోసియేషన్ ప్రారంభ వికాసాలను కష్ట నష్టాలను సభికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ విద్యార్థులకు సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. ఈ సర్టిఫికేట్ల ప్రధానం కార్యక్రమంలో కళాశాల యోగా కొ ఆర్డినేటర్ డా మోహన్ బెహ్రీ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



కుప్పం, జూలై 26, మనం న్యూస్: గుడిపల్లి మండలం సంబంధించి కాడేపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పెద్దమ్మ బుదవారం మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి శ్రీ చంద్రబాబు నాయుడు గారి ఆదేశా నుసారం 10వేలు రూపాయలు మట్టి ఖర్చుల కొరకుమండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



శ్రీకాళహస్తి, జూలై 26, మనం న్యూస్: పట్టణంలోని రాజీవ్ నగర్, ఇరవైవ వార్డ్‌కు చెందిన సుమారు ముప్పై టిడిపి కుటుంబాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో బుధవారం చేరారు. పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకున్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేరిన వారిలో శేఖర్, సత్యరాజ్, దేవేంద్ర, వేలు,నరేష్, రాజా,సాయి, వెంకటేష్, మారయ్య, శ్యామల, సుబ్బు ,గోపి, ముని రాజా,ధనా, సతీష్, రాజమ్మ,నాగ, రాజేష్, నాగ మ్మ, మునెమ్మ, మాతమ్మ, విజయ,అంకమ్మ, కవితా,సులో చన తదితరులున్నారు. వారికి బియ్యపు మధుసూదన్ రెడ్డి కండువా లు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జగనన్న సంక్షేమ పథకాలకు, శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు ఆకర్షితులమై పార్టీలో చేరమన్నారు. తమ వంతు 2024 ఎన్నికల్లో మధుసూదన్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించడం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాండురంగ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాల రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశం

- జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు



శాంతిపురం, జూలై 26, మనం న్యూస్: శాంతిపురం మండలంలో నిర్వహించిన జగనన్న పాలవెల్లువ సమీక్షా సమావేశంలో పాలకు గిట్టుబాటు ధర కల్పించన్నదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం శాంతిపురం మండలానికి సంబంధించి ఓ ప్రవేటు కళ్యాణ్ మండపం నందు డిఆర్డీఏ పిడి తులసి, కుప్పం ఆర్డీఓ శివయ్య,పశు సంవర్ధక శాఖ జెడి.ప్రభాకర్,డిపిఓ.లక్ష్మి, డిసి ఓ. బ్రహ్మానంద రెడ్డి,డిడిఓ రవి చంద్ర, తో కలసి జగనన్న పాల వెల్లువ కార్యక్రమానికి సంబంధించి వాలంటీర్ల, విఆర్ఓ లు,పంచాయతీ కార్యదర్శులు, సంఘ మిత్రలు,పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్లుతో శాంతిపురం మండలంలో పాల ఉత్పత్తి పెంచుట, పాల సేకరణపై సమీక్ష సమావేశము నిర్వహి ఒచారు. ఈ సందర్భంగా జె సి మాట్లాడుతూ పాడి రైతులకు పాలకు గిట్టుబాటు ధర కల్పించాలన్న ఉద్దేశంతో అమూల్ సంస్థ తో ఒప్పందం చేసుకొని జిల్లా సహకార సంస్థ సహకారంతో అమూల్ పాల డైరీని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి చిత్తూరు లో ప్రారంభించారని తెలిపారు. శాంతిపురం మండలంలో 9 సొసైటీలలో 939 మంది పాడి రైతుల ఉన్నారని అందులో 52 మంది పాడి రైతులు 940 లీటర్ల పాలు అమూల్ కు పోస్తున్నారని తెలిపారు.మిగిలిన రైతులు కూడా అమూల్ కు పాలు పోచేలా సంబందితా అధికారుల చర్యలు తీసుకోవాలని సూచించారు. జగనన్న చేయూత, ఆసరా లబ్ధి పొందిన లబ్ధిదారులకు పాడి ఆవులు కొనుగోలు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రవేటు డైరీకి ప్రభుత్వ డైరీకి ఉన్న తేడాని గురించి పాడి రైతులకు అవగాహన కల్పించాలన్నారు,అమూల్ డైరీ ఇప్పటి వరకు 6 సార్లు ధర పెంచింది. వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి పాడి ఆవులు ఉన్న వారిని అందరి రిజిస్ట్రేషన్ చేయాలి అని,ఇంకా చేయకుంటే 3 రోజులుగా పూర్తి చేయాలి అని,ఆసరా చేయూత లబ్ధిపొందిన వారికి ఆవులు కొనుగోలు చేసుకొనే లాగా అవగాహన కలిగించాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరసింహులు, ఎంపిడిఓ హేమమాలిని, పంచాయతీ కార్యదర్శులు లు,విఆర్ఓ లు, సంఘమిత్రలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పరిశ్రమలకు సంబంధించిన 71 క్లైములకు రూ.4.07 కోట్లు ఆమోదం

- పరిశ్రమలలో నిబంధనల మేరకు భద్రతా ప్రమాణాలు ఉండాలి
- జిల్లా కలెక్టర్



తిరుపతిటౌన్, జూలై 26, మనం న్యూస్ : పి.ఎం.ఈ.జి.పి రుణాలను లక్ష్యాల మేరకు సకాలంలో గ్రౌన్డింగ్ చేయాలని, పరిశ్రమలలో భద్రత ప్రమాణాలు నిబంధనల మేరకు అమలు చేయాలని, తదనుగుణంగా సంబంధిత అధికారులు తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డి.ఐ.ఈ.పి.సి). సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉపాధి కార్యక్రమం (పి.ఎం.ఈ.జి.పి.) సమీక్షిస్తూ లబ్దిదారుల దరఖా స్తులు అందిన వాటిని అర్హత మేరకు సత్వరమే యూనిట్లు మంజూరు, పెండింగ్ దరఖాస్తుల గ్రౌన్డింగ్ చేయాలని, ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించబడిన లక్ష్యాలను చేరుకునేలా ప్రణాళిక బద్ధంగా పని చేయాలని మరియు ఎల్.డి.ఎం. వాటికి అనుబంధ బ్యాంకులు లోన్లు ఇచ్చేలా సత్వరమే గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సింగిల్ డెస్క్ విధానంలో ఏప్రిల్ 2023 నుండి 255 పరిశ్రమలకు గాను 224 అనుమతులు ఇచ్చామని మరో 28 పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. పరిశ్రమల పరిశీలన కమిటీకి అందిన మేరకు 71 పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రూ.4.07 కోట్లు అందించడానికి నేడు ఆమోదం తెలిపారు. పెట్టుబడి సబ్సిడీ 19, విద్యుత్ సబ్సిడీ 23, వడ్డీ రాయితీ 22, సేల్స్ టాక్స్ 5, స్టాంప్ డ్యూటీ 2 యూనిట్లకు ఆమోదించారు. క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ఏర్పేడు మండలం మధవమాల కింద వుడ్ కార్వింగ్ క్లస్టర్, కాపర్ వేజెల్స్ క్లస్టర్ ఎర్రమరెడ్డి పాలెం, రేణిగుంట మండలం, వెంకటగిరి శారీ ప్రింటింగ్ మరియు డైయింగ్ క్లస్టర్, నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటుకు చేపట్టిన చర్యల పురోగతిపై సమీక్షించారు. జిల్లాలో పరిశ్రమలు భద్రత ప్రమాణాలు అమలు చేయాలని, ప్రమాదాల నివారణకు తరచూ సంబందిత అధికారులు సేఫ్టీ మెజర్మెంట్ పై అవగాహన కల్పించి తప్పని సరిగా నిబంధనల మేరకు అమలు జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణ రెడ్డి వివరిస్తూ గత నెల సమావేశం నుండి నేటికి 10 పరిశ్రమల తనిఖీలు చేశామని, మరిన్ని తనిఖీలు చేసి పరిశ్రమల భద్రత ప్రమాణాలు అమలు అయ్యేలా చర్యలు చేపడతామని తెలిపారు. పరిశ్రమలకు సంబందించిన అనుమతులు వివిధ శాఖల అధికారుల వద్ద ఉన్న పెండింగ్ అంశాలు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. తిరుపతి ఏ పి ఐ ఐ సి కి సంబంధించి ఒక పరిశ్రమ స్థాపనకు 1.19 ఎకరాలు స్థలం కేటాయింపుకు ఆమోదంతో 2.34 కోట్ల పెట్టుబడితో ప్రారంభించేలా 29 మందికి ఉపాధి కల్పన జరుగుతుందని తెలిపారు. ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లు (ఫీఫీ) ఏర్పాటు కొరకు ప్రభుత్వం సూచించిన నేపథ్యంలో జిల్లాలోని రెండు ప్రాంతాలలో 3 -5 ఎకరాలు ప్రభుత్వ భూమి రేణిగుంట ఏర్పేడు శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లో గుర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి ప్రతాప్ రెడ్డి, జోనల్ మేనేజర్ ఏపిఐఐసి తిరుపతి చంద్రశేఖర్, లీడ్ బ్యాంకు మేనేజర్ సుభాష్, సహాయ కమిషనర్, కార్మిక శాఖ క్రిష్ణా రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య తదితర అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా చట్టరీత్యా నేరం

- డిఎస్పీ వి. భీమారావు



శ్రీకాళహస్తి, జూలై 26, మనం న్యూస్: ప్రపంచ బాలల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా చైల్ రైట్స్ అండ్ యు (క్రై) సంస్థ, బెంగళూరు వారి సహకారంతో ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో గోడ పత్రికను (పోస్టర్) శ్రీకాళహస్తి డిఎస్పీ వి. భీమారావు గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలల అక్రమ రవాణా అనేది తప్పిపోయిన పిల్లలు, బాల కార్మికులు, అపహరణ, వాణిజ్యపరమైన లైంగిక దోపిడీ మరియు పిల్లలపై ఇతర నేరాల వంటి సమస్యలతో ముడిపడి ఉన్న అంశం, దీనిని అరికట్టవలసిన భాద్యత అందరిదీ అని తెలిపారు. బాలల, మహిళల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని తెలిపారు, అనుమానాస్పద వ్యక్తులు తారసపడినట్లైనా వెంటనే తెలియచేయాలని కోరారు. క్రై మరియు ప్రగతి సంస్థలు పిల్లల కొరకు చేస్తున్న సేవలు కొనియాడదగినవని అభినందించారు. ప్రగతి డైరెక్టర్ కెవి రమణ మాట్లాడుతూ సంస్థ ఆద్వర్యంలో ప్రపంచ బాలల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి, రేణిగుంట మరియు ఏర్పేడు మండలాలలో జులై 26 వ తేది నుండి 31 వ తేది వరకు తప్పి పోయిన పిల్లలు మరియు పిల్లల అక్రమ రవాణాపై కిశోర బాలికల సంఘాలకు, బాలల సంగాలకు, గ్రామ స్థాయిలోని వివిద సంఘాలు మరియు వ్యక్తులకు బాలల అక్రమ రవాణా చట్టం గురించి అవగాహన కార్యక్రమాలు, పిల్లలకు డ్రాయింగ్ పోటీలు, ర్యాలీలు చేపట్టడం, సంబందిత శాఖలతో సమన్వయ సమావేశాలు జరుగునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి కోఆర్డినేటర్ తులసి రామ్ రెడ్డి, మండల కోఆర్డినేటర్లు ప్రభాకర్, శిరీష, జయలక్ష్మి, సిబ్బంది వెంకటేష్, రామయ్య మరియు సురేష్ పాల్గొన్నారు.

## సంక్రాంతిపల్లి సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం



బంగారుపాలెం, జూలై 26, మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ ఆదేశాల మేరకు జిల్లా పెద్దాయన పుంగనూరు శాసనసభ్యులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సలహాల మేరకు మన పూతలపట్టు సభ్యులు ఎంఎస్ బాబు బుధవారం బంగారుపాలెం మండలంలోని సంక్రాంతి పల్లి గ్రామపంచాయతీ పరిధిలో జగనన్న సురక్షిత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అంతుందా లేదా అని అడిగి తెలుసుకుంటూ ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారని అన్నారు. ఇందులో భాగంగా జగనన్న దువ్వ పత్రాలు అందజేశారు.అలాగే పేద ప్రజల కోసం ప్రతి పథకం అదేవిధంగా చూడవే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉద్దేశం అని అన్నారు. అలాగే ఏ ముఖ్యమంత్రి చేయని విధముగా ఇప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను చేపడుతున్నారని సచివాలయం సిబ్బంది ప్రతి ఒక్కరికి తెలియజేసే విధంగా ముందుండాలని అన్నారు. అంతకుముందు ప్రజల కోసం ప్రభుత్వం అన్ని విధాల ముందుండి ఏ సమస్య వచ్చినా ప్రజలకు వెంటనే పరిష్కరించే విధంగా సచివాల సిబ్బంది ముందు ఉండాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి. ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి. తాసిల్దార్ బె ను రాజ్. పలువురు అధికారులు వైయస్సార్ పార్టీ మిధున యువసేన అధ్యక్షులు సేవాదల సమితి అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి. కొత్తపల్లి వైఎస్ఆర్ పార్టీ యువ నాయకుడు మహేంద్ర. వార్డు సభ్యులు రఘు. సంక్రాంతి పల్లి పంచాయతీ కన్వీనర్ పద్మనాభం. జ్యోతి .ఏ నాగరాజా. వాలంటరీ సిబ్బంది. పలువు రాజకియ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ సెక్రటరీని కలిసిన తిరుపతి ఎంపీ

- ఇంటర్-మోడల్ స్టేషన్ ప్రక్రియ వేగవంతం తోపాటుగా పలు రహదారుల నిర్మాణానికి సహకారం కోరుతూ వినతి



తిరుపతి, జూలై 26, మనం న్యూస్: ఢిల్లీలోని కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ కార్యాలయంలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి సదరు మంత్రిత్వ శాఖ సెక్రటరీని కలవడం జరిగింది. ఈ బేటీలో పలు అంశాలు చర్చకు వచ్చాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్లోని అత్యంత రద్దీగా ఉండే తిరుపతి బస్ టెర్మినల్లో అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో ఇంటర్-మోడల్ స్టేషన్ (ప్యాసింజర్ ట్రాన్స్పోర్ట్ టెర్మినల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ - పిటిఐ) అభివృద్ధి కోసం నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్మెంట్ లిమిటెడ్ ప్రాసెస్ ప్రారంభించబడిందని వీలైనంత త్వరగా అమలు ప్రక్రియను వేగవంతం చేయడానికి సంబంధిత అధికారులను ఆదేశించవలసిందిగా కోరారు.॥ తిరుపతికి విచ్చేసిన సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి గారు జాతీయ రహదారి అధికారులకు ఇప్పటికే ఉన్న 4 లేన్ల తిరుపతి బైపాస్ను కిమీ 274.800 నుండి కిమీ 294.00 వరకు 19.2 కిమీ అప్గ్రేడ్ చేయాలని సూచించడం జరిగింది మరియు దీనికి తోడు ఈ రహదారి విస్తరణ పనులను పిడి చెన్నై నిర్వహిస్తోందని, అందువలన అనుసరించడం కష్టంగా మారిందని తిరుపతి జిల్లా యంత్రాంగం నిర్వహించే సమావేశాలకు పీడీ చెన్నైకి చెందిన అధికారులు కూడా హాజరు కాలేకపోతున్నారని, అందువల్ల పీడీ చెన్నై, ఎన్హెచ్ఏఐ నుంచి పీడీ తిరుపతి, ఎన్హెచ్ఏఐకి ఈ రహదారి నిర్వహణ మార్చాలని ఈ ప్రక్రియను వేగవంతం చేసి, వీలైనంత త్వరగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అలాగే శ్రీ ఇంజనీరింగ్ కాలేజీ వద్ద పూతలపట్టు - నాయుడు పేట జాతీయ రహదారి - 71 నుంచి చెన్నై - సూరత్ గ్రీన్ ఫీల్ రహదారి - 716 ని కలుపుతూ 4.8 కిమీ ల రహదారి మరియు కరకంబాడి - కపిలతీర్థం మధ్య కొండా కింద రోడ్డు నిర్మాణంతో కనెక్టివిటీ పెరిగి రెండు ప్రదేశాల మధ్య ప్రయాణ సమయం మరియు దూరాన్ని తగ్గించబడుతుందని కొత్త రహదారి స్థానిక పర్యాటక పరిశ్రమను మద్దతు ఇస్తూ మరింత మంది పర్యాటకులను ఆకర్షించవచ్చని తిరుపతి పర్యటనలో కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లగా సూచన ప్రాయ అంగీరాన్ని తెలియజేసిన విషయాన్ని సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అందుకు సంబందించిన ప్రతిపాదన ఆయనకి సమర్పించడం జరిగింది.॥ ఏర్పేడు నుంచి ఐఐటీ తిరుపతి వరకు ఎన్. హెచ్ -565ని ఏర్పేడు టౌన్ నుండి ఐఐటీ తిరుపతి సర్కిల్ వరకు రెండు లేన్లతో అప్గ్రేడ్ చేయడం మరియు మెరుగైన పేవింగ్, డ్రైనేజీ మరియు లైటింగ్ అవసరం. అందుకోసం ఏర్పేడు టౌన్ నుండి ఐఐటీ తిరుపతి సర్కిల్ వరకు సిసి రోడ్డు, డ్రైనేజీలు విద్యుత్ దీపాలతో రెండు లేన్లు అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని కోరడం జరిగింది.॥ తడ-శ్రీకాళహస్తి (48 కిమీ), ఉతుకోట- సత్యవేడు- తడ అంతరరాష్ట్ర రహదారి, తిరుపతి, నెల్లూరు, అన్నమయ్య జిల్లాల కలిపే ఎన్.హెచ్ 16 ఎహెచ్ గూడూరు నుండి ఎన్.హెచ్ 716 రాజంపేట రెండు జాతీయ రహదారులను కలిపే ఈ మూడు రహదారులను జాతీయ రహదారులుగా గుర్తించాలని అభ్యర్థించడం జరిగింది.

## బాదగుట్టపల్లి ప్రభుత్వ భూమి ఆక్రమణ నిజమే

- తక్షణమే స్పందించిన రెవెన్యూ అధికారులు సర్వే జరిపి సుమారు నాలుగున్నర ఎకరా అన్యాక్రాంతమైందని గుర్తింపు
- రిపోర్టు తహశీల్దార్ సమర్పిస్తామని తెలిపిన రెవెన్యూ అధికారులు



కుప్పం, జూలై 26, మనం న్యూస్ : గత రెండు రోజుల క్రితం కుప్పం డిప్యూటీ తాసిల్దార్ కు కుప్పం మండలం నడుమూరు పంచాయతీ బాదుగుట్టపల్లి గ్రామంలో సర్వే నంబర్ 9/ 3 సుమారు 4.50 ఎకరాల్లో అన్యాక్రాంతమైందని తాసిల్దారు గారి ఆదేశాల ప్రకారం వీఆర్వో ముగ్గురు సర్వేర్లతో చుట్టుపక్కల భూములు మరియు గ్రామస్తులు ఎంఆర్పిఎస్ నాయకులు సమక్షంలో సర్వేజరపడం జరిగింది ఇందులో వివరాలను తాసిల్దార్ సమర్పించి తాసిల్దారు గారి ఆదేశాల ప్రకారం తదుపరి కార్యాచరణ ఉంటుందని రెవిన్యూ అధికారులు గ్రామస్తులతో తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ముగ్గురు సర్వేలు గ్రామస్తులు చుట్టుపక్క రైతులు ఎమ్మార్పిఎస్ నాయకులు రాజ్ కుమార్ మాదిగ పాల్గొన్నారు



## ప్రకృతి వ్యవసాయ దిగుబడులతోనే ప్రజలందరికీ ఆరోగ్యం

- ప్రతి రైతు ఓ వ్యవసాయ శాస్త్రవేత్తగా ఎదగాలి
- రాష్ట్ర ప్రకృతి వ్యవసాయ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయ కుమార్ వెల్లడి



తిరుపతి, జూలై 26, మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశయ సాధన కోసం తిరుపతి జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళుతున్నట్లు రాష్ట్ర ప్రకృతి వ్యవసాయ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి. విజయ కుమార్ తెలిపారు. బుధవారం నుంచి శుక్రవారం వరకు మూడు రోజులపాటు తిరుపతిలోని డిఆర్‌డిఏ భవనంలో ప్రకృతి వ్యవసాయదారులు -రైతులే శాస్త్రవేత్తలు అనే అంశం పై జరిగిన సదస్సులో విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈనెల 22వ తేదీన పులివెందులలో ఫార్మర్ సైంటిస్ట్ (రైతులే శాస్త్రవేత్తలు) అనే కోర్సును ప్రారంభించారని తెలిపారు.అందుకు అనుగుణంగా నేడు శ్రీవారి పాదాల చెంత తిరుపతిలో ఈ రైతులు శాస్త్రవేత్తల ప్రత్యేక సదస్సును ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డి.ఆర్.డి.ఏ పిడి జ్యోతి మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ప్రకృతి వ్యవసాయాన్ని అభివృద్ధి పరచాలని, తద్వారా ప్రజలు అందరూ కలుషితం లేని ఆకుకూరలు కాయగూరలు పండ్లు తిని ఆరోగ్యవంతులుగా జీవించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికారి టి ఎల్ సుధాకర్ తిరుపతి జిల్లా డి పిఎం ముందత్నం చిత్తూరు జిల్లా అధికారి పట్టాభి రెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ మూడు రోజుల సదస్సుకు రైతులు మహిళా రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు వీరికి ఈ మూడు రోజులపాటు తిరుపతిలోనే భోజన వసతి సౌకర్యాలు కల్పించారు.

## బెయిల్‌పై యువ టిడిపి నేతలు విడుదల... ఊరట

- అరెస్టులు చేస్తే--భయపడేది లేదు
- నాయకులు కార్యకర్తలకు అండగా ఉంటా...
- పులివర్తి నాని



చంద్రగిరి, జూలై 26, మనం న్యూస్ : రెడ్డివారిపల్లి, నాగయ్య గారి పల్లెలో స్వర్ణముఖి నదిలో జయప్రకాష్ పవర్ వెంచర్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం అక్రమ ఇసుక రవాణా చేస్తుండగా, గ్రామస్తులు టిడిపి నాయకులు అడ్డుకున్నారు. ఇసుక గుత్తేదారులకు ఎమ్మెల్యే చెవిరెడ్డి అండ, పోలీసుల రక్షణలో ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని టిడిపి నాయకులు, కార్యకర్తలు రెడ్డివారిపల్లి ఇసుక రీచ్ వద్ద ధర్నా చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో 24 మంది టిడిపి నాయకులు పై పోలీసులు నాన్ బెయిల్ కేసులు బనాయించడం జరిగింది. బెయిల్ పై యువ టిడిపి నేతలు విడుదల ఊరట కలిగించింది. యువ టిడిపి నేతలు శ్రీకాంత్ చౌదరి, మణి యాదవ్ లకు గజమాలతో సత్కరించి తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంట్ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని మాట్లాడుతూ అక్రమ కేసులు బనాయించడమే కాకుండా శ్రీకాంత్ చౌదరి, మణి యాదవ్ పోలీసు జీపులో తరలిస్తూ వారిపై విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ వైకాపా అరాచక పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. అక్రమ కేసులకు టిడిపి నాయకులు, కార్యకర్తలు భయపడేదిలేదని స్పష్టం చేశారు. వైకాపా అక్రమాలపై పోరాడుతున్న నాయకులు, కార్యకర్తలు శ్రమ వృధా కాదన్నారు. అన్ని వేళల తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ క్రమంలో మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ బాష,హేమంబరంధర రావు, ప్రవీణ్ రాయల్, ఏజీ పల్లి బాల, మంగాపురం భాస్కర్, సునీల్ నాయుడు, రాకేష్ చౌదరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## బిల్వోలు సర్వేలో బిఎల్ఏలకు సమాచారం ఇవ్వండి

- కమిషనర్ హరిత



తిరుపతి కార్పొరేషన్, జూలై 26, మనం న్యూస్ : ఓటర్ల సర్వేకి వెళ్లేటప్పుడు బూత్ లెవల్ ఆఫీసర్స్(బి.ఎల్.ఓ) తమ వెంట గుర్తింపు పొందిన జాతీయ రాజకీయ పార్టీల తరుపున నియమించిన బూత్ లెవల్ ఏజెంట్స్(బి.ఎల్.ఏ) లకు సమాచారం ఇచ్చి తమతో తీసుకెళ్ల వచ్చని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్, తిరుపతి నియోజకవర్గం ఓటర్ల నమోదు అధికారి హరిత ఆదేశాలు జారీ చేశారు. తిరుపతి నియోజకవర్గంకు సంబంధించి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం తిరుపతి నియోజకవర్గం ఓటరు నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ తమ పార్టీ తరుపున పంపించిన బి.ఎల్.ఏలకు కొన్ని ప్రాంతాల్లో సర్వేకు వెల్లేటప్పుడు, సరైన సమాచారం ఇవ్వడం లేదని తెలపడంతో స్పందించిన కమిషనర్ బి.ఎల్.ఏలకు, సూపర్ వైజర్లకు ఆదేశాలు జారీ చేస్తూ తిరుపతి నియోజకవర్గంలో ఇంటింటికి జరిగే ఓటర్ల సర్వేకు వెల్లెటప్పుడు, ఇప్పటికే వై.సి.పి, టిడిపిల తరుపున రెకమెండ్ చేసిన బి.ఎల్.ఏలకు సమాచారం ఇవ్వాలన్నారు. అదే విధంగా ప్రతి ఇంటింటికి వెల్లి ఆ ఇంట్లో వారి ఓటర్ల వివరాలను, మన దగ్గరున్న ఓటర్ల లిస్ట్ తో సరి చూసుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన వారు ఆ ఇంట్లో వుంటె, వారిని ఓటర్లుగా నమోదు చేయించాలన్నారు. అదే ఇంట్లో ఓటరుగా వుండి మృతి చెంది వుంటె, ఆ ఇంట్లోని వారి కుటుంబికుల నుండి ఫామ్ ధరఖాస్తూ చేయించి, మృతి చెందిన ఓటరుని తొలగించాలన్నారు. ఓటర్ల నమోదులో గాని, తీసి వేయడంలో గాని చట్టబద్ధత పాటించాలని, ఏవైన తప్పులు జరిగితే చట్ట ప్రకారం కఠిన చర్యలకు గురి కావల్సి వస్తుందని కమిషనర్ హరిత ఐఏఎస్ హెచ్చరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతూ మీరు రెకమెండ్ చేసిన బి.ఎల్.ఏలకు సంబంధించిన అన్ని వివరాలతో కూడిన ఫోటో ఐ.డిని క్రియేట్ చేసి పంపించాలన్నారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, తిరుపతి నియోజకవర్గం ఏ.ఇ.ఆర్వోలు అర్బన్ ఎమ్మార్వో వెంకటరమణ, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, డిప్యూటీ తాసీల్ధార్ జీవన్ పాల్గొన్నారు.

## దక్షిణ కైలాసవాసుడిని దర్శించుకున్న అంజిబాబు కమిటీ



శ్రీకాళహస్తి, జూలై 26, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రజక ఐక్య వేదిక అధ్యక్షులు అంజిబాబు, కమిటీ సభ్యులు బుధవారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు.శ్రీకాళహస్తి ఆలయానికి విచ్చేసిన వారికి ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వీరికి శ్రీకాళహస్తి నియోజకవర్గం రజక కులవృత్తుల సంఘం వ్యవస్థాపకులు సంజాకుల బాలసుబ్రమణ్యం తీర్థ ప్రసాదాలు, స్వామి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.

## ఘనంగా యువరాజ్ జన్మదిన వేడుకలు



శ్రీకాళహస్తి, జూలై 26, మనం న్యూస్: శ్రీకాళహస్తి పట్టణంలోని బ్రైట్ కేర్ రిహాబిలిటేషన్ సెంటర్ నందు బుధవారం యువరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని బ్రైట్ కేర్ రిహాబిలిటేషన్ సెంటర్ నందు విద్యార్థులకు సాధారణంగా వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితే అందులో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు బ్రైట్ కేర్ సెంటర్ స్పీచ్ థెరపిస్ట్ చార్లెస్ (సూర్య) తెలిపారు . ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ విజేత రూపా, శ్వేతల జట్టు

• ఫ్రెషర్స్ డే ఉత్సవాలు



కర్నూలు క్రీడా, జులై 26, మనం న్యూస్ : నగరంలోని ఎల్.వి. టిజి ఫిజియోథెరపీ కళాశాల ఫ్రెషర్స్ డే సందర్భంగా నిర్వహించిన పోటీల్లో భాగంగా బ్యాడ్మింటన్ లో రూప ,శ్వేతల జట్టు విన్నర్ స్థానం సంపాదించింది. మంగళవారం స్థానిక స్పోర్ట్స్ అధికారిటి ఇండోర్ స్టేడియంలో పోటీలు ప్రారంభమయ్యాయి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు బి. రామాంజనేయులు బ్యాడ్మింటన్ ఆడుతూ పోటీలను ప్రారంభించారు. బ్యాడ్మింటన్ మహిళల డబుల్స్ ఫైనల్స్ లో రూపా ,శ్వేతల జట్టు లో 21-18,21-15 స్కోర్ తో అంజు ప్రసన్నల జట్టు పై నెగ్గింది. అలాగే పురుషుల విభాగం ఫైనల్స్ అంజుమ్, గౌతముల జట్టు 21- 19, 21-16 స్కోరుతో నవీన్ అనిల్ జట్టు పైన విన్నర్ స్థానం సంపాదించింది. పోటీల నిర్వాహకుడిగా బ్రహ్మకుమార్, రాజేష్, వ్యాకరించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీకాంత్, ఫ్యాకల్టీ, పవన్, వీరేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 28 న రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ కళాశాలల బంద్ విజయవంతం చేయ్యండి




ఎమ్మిగనూరు, జులై 26, మనం న్యూస్ : పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గోడ పత్రికలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మహేశ్ మాట్లాడుతూ జూనియర్ కళాశాల విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపించడాన్ని ఏబీవీపీ ప్రశ్నిస్తోంది అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా 2000లకు పైగా ఖాళీగా ఉన్నా లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని ప్రైవేటు కార్పొరేట్ కళాశాలలో జరుగుతున్న విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని బ్రాండ్ల పేరుతో ఐఐటీ జెఈఈ, నీట్ కోచింగ్ పేర్లతో జరుగుతున్న జూనియర్ విద్యావ్యవస్థను రక్షించాలని ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని పాఠ్యపుస్తకాలు మౌలిక వసతులు మధ్యాహ్నం భోజన పథకం ఈ సంవత్సరమైనా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఏబీవీపీ డిమాండ్ లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు పిలుపునిస్తూ కార్యాలయాన్ని బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కార్యాలయాన్ని ముట్టడించడానికి వెనకడుగు వేయదని ఈ సందర్భంగా ఏబీవీపీ తెలియజేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మారుతి, బాబా, ఇస్మాయిల్, రవి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్గిల్ విజయ్ దివస్



సిద్ధవటం, జూలై 26, మనం న్యూస్: సిద్ధవటం లోని శ్రీ భారతీ హై స్కూల్ నందు కార్గిల్ విజయ్ దినోత్సవం సందర్భంగా ఆ యుద్ధంలో మరణించిన వీర సైనికులకి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ముక్కర నిర్మలాదేవి మాట్లాడుతూ 1999 కార్గిల్ యుద్ధంలో దేశం కోసం అంతిమ త్యాగం చేసిన భారత సైనికుల ధైర్యసాహసాలకు నివాళిగా ప్రతి సంవత్సరం జూలై 26 న కార్గిల్ విజయ్ దివస్ జరుపుకుంటారనీ, దురాక్రమణకు వ్యతిరేకంగా మన మాతృభూమిని నిర్భయంగా రక్షించిన మన సాయుధ దళాల నరాల గుండా ప్రవహించే అచంచలమైన స్ఫూర్తిని ఇది గుర్తుచేస్తుందనీ మనదేశ సార్వభౌమత్వాన్ని పరిరక్షించడంలో వారి అచంచలమైన సంకల్పం మరియు అచంచలమైన అంకితభావం వారిని దేశభక్తి మరియు శౌర్యానికి శాశ్వత చిహ్నాలుగా చేస్తాయనీ విద్యార్థులకు తెలియజేశారు. తర్వాత సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు నాగేంద్ర గారు మాట్లాడుతూ మరణించిన మన వీరులకు నివాళులర్పిస్తున్నప్పుడు, వారు పోరాడిన విలువలను - ఐక్యత, సమగ్రత మరియు మన ప్రియమైన భారతదేశం పట్ల ప్రేమ మనకి ప్రేరణ కలిగించాలనీ తెలియజేశారు. ఇంగ్లీష్ ఉపాధ్యాయులు జె. రామయ్య గారు మాట్లాడుతూ కార్గిల్ దివస్ ప్రతి భారతీయ హృదయంలో దేశభక్తి జ్వాలని వెలిగిస్తుంది, మనది ఐక్యమైన జాతి అని గుర్తుచేస్తుంది, మన రేపటి కోసం ప్రతిదీ ఇచ్చిన వారికి ఎప్పటికీ రుణపడి ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్ఈబిలో వసూల్ రాజాలు

• కుదిరితే రాజీ... లేకుంటే కేసులు

• నాటు సారా కర్ణాటక మద్యం వ్యాపారులతో కుమ్మక్కు

• కర్ణాటక మద్యం తరలించే వ్యక్తితో సెబ్ ఎస్ఐ బేర సారాలు

• ఎస్ఐ బెదిరింపులకు భయపడ్డ సారా వ్యాపారి

• ఎఫ్ఐఆర్ కాకుండానే కోర్టులో బెయిల్ తీసుకున్న ఘనుడు

• మదనపల్లిలో ఆలస్యంగా వెలుగుచూసిన సెబ్ అధికారుల బాగోతం




మదనపల్లె క్రైమ్, జులై 26, మనం న్యూస్: మదనపల్లి ఎస్ఈబిలో వసూల్ రాజాల బాగోతాలు అధికమయ్యాయి. అడిగినంత డబ్బుకు బేరం కుదిరితే రాజీ. లేకుంటే కేసులు నమోదు చేసి నిందితులను జైలుకు పంపుతూ నాటు సారా, కర్ణాటక మద్యం వ్యాపారులతో ఎస్ఈబి లోని కొందరు అధికారులు కుమ్మక్కై పాచికలు ఆడుతున్నారు. ఇటీవల కర్ణాటక మద్యం తరలించే వ్యక్తి వద్ద బెంగుళూరు రోడ్డులో దొరికిన వెంకటేష్ అనే వ్యక్తి ఫోనుతో ఓ సెబ్ ఎస్ఐ బేర సారాలు ఆడటంతో, ఎస్ఐ బెదిరింపులకు భయపడ్డ వ్యక్తి ఎఫ్ఐఆర్ కాకుండానే స్థానిక కోర్టులో బెయిల్ తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. మదనపల్లిలో ఆలస్యంగా వెలుగుచూసిన సెబ్ అధికారుల బాగోతంపై వివరాలు... మొన్న పిటిఎం మండలం కర్ణాటక సరిహద్దులో ఏఈఎస్ వాహనంతో కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తిని ఢీకొట్టడంతో బి. కొత్తకోటకు చెందిన ఒక ముస్లిం వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. అతనితో పాటే బైక్ లో ఉన్నమహిళ కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడి కోమాలోకి చేరుకుంది. ఆమెను స్థానిక 108 సిబ్బంది మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడ నుంచి తిరుపతికి తరలించారు. ఈ ఘటనపై అప్పట్లో బాధితుల తరపు కుటుంబాలు పెద్ద ఎత్తున పీటీఎం లో ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టినారు. సంబంధిత ఎస్ఈబి అధికారులపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు గానీ, కేసులు గానీ నమోదు చేసిన పాపాన పోలేదు. ఇంటి దొంగల వ్యవహారం ఎక్కడ బయట పడుతుందోనని ఉన్నతాధికారులే బాద్యులపై కేసులు పెట్టకుండా వదిలేశారనే విమర్శలు గుప్పు మంటున్నాయి. దీంతో బాధిత కుటుంబం వీధిన పడి, వారి పిల్లలు అనాధలుగా మారారు. ఇలా పాపాల పనులకు వడిగట్టిన అధికారులు నేటికీ యధావిధిగా అవినీతి అక్రమాలు పాల్పడుతూనే ఉన్నారు. ఈ సంఘటన మరువకనే మొలకలచెరువులో మరో సంఘటన వెలుగుచూసినా చర్యలు శూన్యం. ఆ సంఘటన మరువకనే మదనపల్లిలో ఇటీవల మరో సంఘటన వెలుగు చూడటంపై ఉన్నతాదికారుల తీరుపై సర్వత్రా తీవ్ర విమర్శలకు దారితీసింది. ఇందులో భాగంగానే బెంగుళూరు రోడ్డులోని కర్నాటక నద్యం విక్రయించే ఓ నిందితుని వద్ద ఇటీవల మదనపల్లి లోని ఓ సెబ్ ఎస్ఐ డబ్బుకు కక్కుర్తిపడి సెల్ ఫోన్ ను, కర్ణాటక మద్యం లాక్కొని నిందితున్ని వదిలేశాడు. అంతటితో ఆగకుండా అత్యాశకుపోయి గతంలో మద్యం అమ్మే వ్యక్తి నెంబర్ నిందితుడు వద్ద లాక్కొన్న ఫోన్లో ఉండడంతో, ఆ ఫోన్ నెంబర్ ఆధారంగా ఆ కేసుకు సంబంధంలేని వ్యక్తి ఇంటికి సెబ్ ఎస్ఐ అర్ధ రాత్రి సమయంలో వెళ్లి భయపెట్టాడు. మద్యం రవాణచేస్తూ పారిపోయిననిందితుడి ఫోన్లోనీ ఫోన్ నెంబర్ ఉందని బెదిరించి, రూ.50 వేలు ఇవ్వాలని బేరం ఆడినట్లుస మాచారం. బేరం కుదరకపోవడంతో నిన్ను లోపల వేస్తానని ఎస్ఐ వార్నింగ్ ఇచ్చి వచ్చేశాడు. దీంతో, భయపడ్డ ఆ వ్యక్తి కోర్టుకు వెళ్లి తనపై ఏఫ్ఐఆర్ కాకుండానే ఓ లాయర్ సాయంతో బెయిల్ తీసుకోవడంతో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ విషయమై మదనపల్లి ఎస్ఈబి సీఐ శ్రీహరి రెడ్డిని వివరణ కోరగా. మదనపల్లిలో ఇటీవల ఓ సెబ్ ఎస్సై నిర్వాకంతో సంబంధంలేని ఓ వ్యక్తి ఎఫ్ఐఆర్ కాకుండానే బెయిల్ తీసుకున్నాడని తన దృష్టికి వచ్చిందని వివరణ ఇచ్చారు. ఆ బెయిల్ తీసుకున్న వ్యక్తి గతంలో సెల్లర్ అని చెప్పారు. అతను ఎస్ ఈ బి పోలీస్ స్టేషన్లకు వచ్చి తనను సంప్రదించి ఉండి ఉంటే ఈ తతంగం జరిగేది కాదని సీఐ మీడియాకు వివరణ ఇచ్చారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంలో 429 సర్టిఫికెట్లు మంజూరు





బంగారుపాల్యం, జులై 26, మనం న్యూస్: పూతలపట్టు నియోజవర్గం, బంగారుపాలెం మండలం, సంక్రాంతి పల్లి సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంఎస్ బాబు మాట్లాడుతూ, సచివాలయ పరిధిలోని గ్రామాల్లోని వారికి 11 రకాలైన ఉచిత సర్టిఫికెట్లను మంజూరు చేయడం జరిగింది. 462 సర్టిఫికెట్లను ఆన్లైన్లో అప్రూవల్ చేయగా, 429 సర్టిఫికెట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా వారికి అందించడం జరిగింది. గ్రామ సచివాలయ పరిధిలో ఉన్న ప్రజలకు ఎటువంటి సర్టిఫికెట్లు కావాలనుకున్న సంక్రాంతి పల్లి సచివాలయ పరిధిలో వారిని సంప్రదించి మీరు సర్టిఫికెట్లు పొందవచ్చునని ఎమ్మెల్యే ఎంఎస్ బాబు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ బెన్ను రాజ్, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి,ఎంపీపీ అమరావతి, సంక్రాంతి పల్లి పంచాయతీ సెక్రెటరీ ఉమాపతి,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి,జిల్లా యూత్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి మహేంద్ర, తుంబ కుప్పం నాయకులు మంజునాథ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి రఘుపతి రాజు, చీకూరుపల్లి చందు రాయల్, ఎద్దుల వారి పల్లె వెంకటేష్ , స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు పద్మనాభం, రెడ్డప్ప, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు

## జంగాలపల్లి గ్రామస్తుల బాగోగులు తెలుసుకున్న బొజ్జల సుధీర్ రెడ్డి



ఏర్పేడు, జూలై 26, మనం న్యూస్ : మీ ఆశీర్వాదం కోసం ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమం లో భాగంగా ఏర్పేడు మండలం జంగాలపల్లి గ్రామ పంచాయతీలో బుధవారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని గ్రామ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు పున్నారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి ఇంటింటికి వెళ్లి వ్యక్తిగతంగా కలిసి గత తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని సంక్షేమ కార్యక్రమాల్నివివరించారు.ప్రస్తుతం మినీ మేనిఫెస్టిలో చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను మహిళల కొరకు మహా శక్తి పథకం రైతులకు సంబంధించిన యువతకు సంబంధించిన బీసీలకు సంబందించిన పథకాలను గతంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను కరపత్ర రూపంలో అందిస్తూ ఆశీర్వదించమని కోరారు.ఎస్టీలు పడుతున్న ఇబ్బందులను వారి ద్వారా తెలుసుకుంటూ వారు చెబుతున్న సమస్యల్ని తెలుసుకుని రేపు రాబోవు రోజుల్లో ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో అయన తో పాటు రాష్ట్ర కార్యదర్శి క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి వారి గురువారెడ్డి, సీనియర్ నాయకులు ధనంజయల్ నాయుడు, శివ శంకర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ చెంచయ్య నాయుడు, యూనిట్ ఇంచార్జ్ మునయ్య, మండల పార్టీ నాయకులు పాపి రెడ్డి, సూరి నాయుడు, కృష్ణవేణి, గుణయాదవ్, ప్రభాకరావు, బాలాజీ,రాఘవులు యాదవ్, అశ్వద్ధామ సుబ్రహ్మణ్యం తరులు పాల్గొన్నారు.

## వైసిపికి ప్రతిపక్ష హోదా కూడా రాదు

• కుప్పం నియోజకవర్గ ములో వంద శాతం లక్ష ఓట్లు మెజారిటీ సాధిస్తాం

• ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్





కుప్పం, జూలై 26, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం. నిర్వహించారు -ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు మాట్లాడుతూ చంద్రబాబు కుప్పం లో ఓడిపోతే టీడీపి నేతలు కుప్పంవదిలి వెళ్ళి పోతాను అన్నారు అలాగే కుప్పంలో భరత్ ఓడి పోతే రాజకీయాల నుండి శాశ్వతంగా తప్పుకుంటారా అనిమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి సవాళ్లు విసిరారు కుప్పం లో నాలుగేళ్లలో జరిగిన అభివృద్ధి ఏంటో చెప్పగలరా పది శాతం హంద్రీ నివా పనులను కూడా పూర్తి చేయలేకపోయారని కుప్పం అభివృద్ధి పై బహిరంగ చర్చ కు సిద్ధమా కుప్పం లో కనీసం రోడ్లును పూర్తి చేయలేక పోయారని అన్నా రు ఆగస్టులో కుప్పం నారా భువనేశ్వరి పర్యటన కార్యక్రమం ఉన్నాయనికుప్పం నియోజకకర్గంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మొబైల్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు నారా భువనేశ్వరి చేతులు మీదుగా ప్రారంభం అవుతుందనిఆగస్ట్ లో మహా శక్తి సంబంధించిన కార్యక్రమం జరుగుతుందని అలాగేఎన్టీఆర్ ట్రస్ట్ తరుపున కుప్పం లో పాఠశాల ఏర్పాటు చేస్తామ నిఎన్టీఆర్ సుజల త్రాగునీరు సంబంధించిన సేవ కార్యక్రమం మళ్ళీ పున ప్రారంభం అవుతుందని తెలిపారుకుప్పంలో సైకిల్ యాత్ర , మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామనికుప్పంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పల్లెబాట కార్యక్రమంలో ఎమ్మెల్సీ భరత్ మాట్లాడే ప్రతి చోట మంత్రి ఎందుకు మాట్లాడుతున్నారు ?కుప్పంలో మునిసిపల్ ఎన్నికల్లో ప్రతి ఇంటికి త్రాగు నీరు, స్వచ్ఛ మైన నీరు ఎక్కడ ఉంది? తాము ఇచ్చిన ఎన్టీఆర్ సుజల నీరు కూడా ఆపేశారని కంచర్ల శ్రీకాంత్ అన్నారుకుప్పంలో ఎమ్మెల్సీ భరత్ ను మంత్రి కూడా చేస్తాడు మరియు పీఎం కూడా చేస్తారు పెద్దిరెడ్డి అని ఎద్దేవా చేశారుకుప్పంలో అభివృద్ధి కి సంబందించిన ఛాలెంజ్ ఎందుకు స్వీకరించా లేదుఅనికుప్పంలో వంద శాతం లక్ష మెజారిటీ 2024 ఎన్నికల సాధిస్తాంతెలిపారుఈ కార్యక్రమంలో మాజీఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు,నియోజకవర్గ ఇంచార్జి పిఎస్. మునిరత్నం, మాజీ ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు వ్యక్తి గత కార్యదర్శి మనోహర్, పూలు మంజు, ఆర్ముగం, సుగుణమ్మ, అనసూయ, టీడీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తప్పులు లేని ఓటర్ జాబితా తయారుచేయాలి

• జిల్లా జాయింట్ కలెక్టర్



శాంతిపురం, జూలై 26, మ నం న్యూస్: బియల్ ఓలకు కే టాయించిన పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఇంటింటికీ వెళ్లి తప్పు లు లేని ఓటర్ జాబితా తయ్యారు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు పేర్కొ న్నారు. బుధవారం కుప్పం ఆర్డీఓ శివయ్యతో కలసి శాంతి పు రం మండల బియల్ఓలతో ఓటర్ జాబితాతయారీపై సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బియల్ ఓలకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఇంటింటికి వెళ్లిఫార్మ 6,7,8, లను వెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు. అర్హులైన ఓటర్లను తొలగించడం, అనర్హుల ఓటర్లును జాబితాలో ఎక్కించడం, ఓటర్ల ఇండ్లకు వెళ్ల కుండా ఎవ్వరో చెప్పితే తొలిగించడం, చేర్చడం వంటి తప్పులు చేస్తే సంబంధిత బియల్ఓపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బియల్ఓలు మాఇంటికి రాలేదని ఎవ్వరు చెప్పకూడదని అలా ఎ వ్వరైనా చెప్పితే వారిపై చర్య లు తీసుకోవడం జరుగుతుం దని తెలిపారు. బిఎల్వోలు వెరిఫికేష న్కు వెళ్ళేటప్పుడు వార్డు, గ్రా మ వలంటీర్లు ఎవ్వరు కూడా వెళ్లకూడదని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు నియమిం చుకున్న ఏజెంట్లుతో బియల్ఓలు వెళ్లాలన్నారు. ప్రతి శని వారం బిఎల్ఓలు వెరిఫికేషన్ చేసిన ఓటర్ జాబితాను సంబంధించి వార్డు, గ్రామ సచివాలయా లందు ప్రదర్శించాల న్నారు. అన్ని రాజకీయ పార్టీ ల ఆమోదం పొందిన తర్వాతనే తుది జాబితా తయారుకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో శాంతిపురం తాశీల్దార్ నరసింహులు, యంపీడిఓ హేమ మాలిని, విఆర్ఓలు బియల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# దురలవాట్లతో తస్మాత్ జాగ్రత్త

• పి.ఎన్.నాగరాజు

• విద్యానికేతన్ కళాశాలలో సైబర్ క్రైమ్స్ అవగాహన

• వివిధరకాల దుర్వసనాలపై దూరంగా ఉండాలని భవిష్యత్తుకు సూచనలు



వి.కోట, జులై 26, మనం న్యూస్ : నేటి సమాజంలో దేశానికి ఆయువుపట్టైన యువతను తీవ్రంగా ప్రలోభపెడుతోన్న అంశం సైబర్ క్రైమ్స్. స్థానిక విద్యానికేతన్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో బుధవారం సాయంత్రం వివిధరకాల సైబర్ క్రైమ్స్, ఆన్లైన్ యాప్స్, లోన్ యాప్స్, బెట్టింగ్స్ , న్యూడ్ కాల్స్ , డ్రగ్స్ వంటి దురలవాట్ల గురించి విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైకాపా రాష్ట్ర కార్యదర్శి పి.ఎన్.నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో విద్యార్థి దశనుంచే ప్రతి ఒక్కరికీ పలురకాల చెడు అలవాట్లపై అవగాహన ఉండాలని, ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి పిల్లల బంగారు భవిష్యత్తు కోసం అహర్నిశలూ తపించే తల్లిదండ్రులకు గర్భ శోకాన్ని మిగల్చకూడదని సూచించారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ సర్టిఫైడ్ ట్రైనర్ ప్రసాద్ విద్యార్థులకు సైబర్ క్రైమ్స్ రకాల గురించి చక్కగా వివరించారు. అనధికారికంగా బ్యాంకువాళ్ళమని ఓటీపీలు, ఉచిత లాటరీలు, అపరిచిత వ్యక్తుల నుండి విలువైన బహు మతులు వంటి వాటిపై వ్యామోహం పెంచుకుంటే ప్రమాదం తప్పదని సూచించారు. ఈ నేరాలన్నింటికీ మనిషికి ఉన్న అత్యాశ, కష్టపడకుండా డబ్బులు సంపాదించాలనే దురాశ, అమాయకత్వం కార ణాలని తెలియజేశారు. విద్యార్థులు మొదటగా ఇలాంటి వాటిపై అవ గాహన పెంచుకుని కుటుంబ సభ్యులను, మిగతా సమాజానికి తగిన సూచనలు అందజేయాలని ,ఏదైనా అనుకోని సైబర్ క్రైమ్స్ జరిగిన వెను వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930 కాల్ చేసి పరిష్కారం కనుగొనాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో వివేకవర్ధిని సేవా సంఘం సభ్యులు ధ నంజ య్ రెడ్డి , దేవా, రమేష్ , కళాశాల యాజమాన్యం రత్నం హర్ష ,అధ్యా పకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# బడి బయట పిల్లలందరూ బడిలో ఉండాలి







- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు సిటీ, జూలై 26, మనం న్యూస్ : బడి బయట పిల్లలందరూ బడిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను మండల విద్యా శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ డా.జి.సజన ఆదేశించారు. బుధవారం నగరంలోని బి.క్యాంప్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను, గాయత్రి ఎస్టేట్లోని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి బడి బయట పిల్లలను బడిలో చేర్పించడం, స్టూడెంట్ ఇన్ఫో అప్డేషన్ అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తొలుత బి.క్యాంప్ లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. ఈ రోజు ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు, ఎంతమంది గైర్హాజరయ్యారని ఆరా తీశారు.. ఈ పాఠశాల పరిధిలో బడి బయట పిల్లలు ఉన్నారా, ఉంటే వారిని ఎన్రోల్ చేశారా, బడిబయట పిల్లలను బడిలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సిస్టం డ్రాప్ ఔట్స్, స్కూల్ డ్రాప్ ఔట్స్ అందర్నీ స్టూడెంట్ ఇన్ఫో లో అప్డేట్ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.. అనంతరం గాయత్రి ఎస్టేట్లోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ పాఠశాలలో ఫిజికల్గా ఎంతమంది ఉన్నారు, రికార్డు పరంగా ఎంత ముందు విద్యార్థులు నమోదయి ఉన్నారని ఆరా తీశారు. పాఠశాలల్లో చేరిన వారి వివరాలన్నీ స్టూడెంట్ ఇన్ఫో లో అప్డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల నుంచి బయటికి వెళ్లిన విద్యార్థులు ఎంతమంది ఉన్నారు. వెళ్లిన వారిలో ఎంతమంది టీసీ తీసుకుని వెళ్లారు, ఎంతమంది టీసీ తీసుకొని వెళ్లలేదు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. 60 మందికి టీసీ లకు జారీ చేయక పోవడంతో ఎందుకు టీసీలు ఇవ్వలేదని ప్రశ్నించారు..ప్రైవేట్ యాజమాన్యాలు తరగతులు పూర్తి చేసిన వారందరికీ టీసీలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. బి క్యాంపులో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకం అమలును పరిశీలించారు.. పాఠశాలల్లో విద్యార్థులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనాలు అందిస్తున్నారా అని అడిగి తెలుసుకు న్నారు.. భోజనాన్ని కూడా పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని పదవ తరగతి కి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు.. టీచర్స్ క్లాస్కి సరిగా వస్తున్నారా, పాఠాలు చెబుతున్నారా అని అడిగి తెలుసుకు న్నారు. కలెక్టర్ వెంట డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ హనుమంతరావు, యంఈఓలు విజయ కుమారి,ప్రభావతమ్మ, తదితరులు ఉన్నారు.

## జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయాలు, తహశీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయండి
- టెలికాన్ఫరెన్‌లో సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. జి. సృజన



కర్నూలు సిటీ, జూలై 26, మనం న్యూస్ : జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లాను రెడ్ అలెర్ట్ గా ప్రకటించడం జరిగిందని, ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం వర్షాల నేపథ్యంలో ఆర్డీవోలు, తహశీ ల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫ రెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లో శిథిలమైన భవనాలు ఉన్న చోట ప్రజలను బయటకు తీసుకొని రావాలని కలెక్టర్ పేర్కొన్నారు. వీలైనంత వరకు ప్రజలు బయటికి రాకుండా ఇళ్లల్లోనే ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా నదీ పరీవాహక ప్రాంతాలు, చెరువులు ఉన్న ప్రాంతాల అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, వర్షపాత నమోదు శాతం ఎక్కువైనా, ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరిగినా ఎప్పటికప్పుడు సమాచారాన్ని తన దష్టికి తీసుకొని రావాలని కర్నూలు, పత్తికొండ ఆర్డీవో లను, ఆదోని సబ్ కలెక్టర్ ను, మున్సిపల్ కమిషనర్లను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయాలు, తహశీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూం లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు..రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని టెలికాన్ఫరెన్స్లో సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియోలో 100 శాతం పురోగతి సాధించాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు.. కళాశాలలు, పాఠశాలల మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టి మండల విద్యాశాఖ అధికారులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు చైల్డ్ ఇన్ఫో లో అప్డేట్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని డిఈఓ, ఆర్ఐఓ, మండల స్పెషల్ ఆఫీసర్లను, ఎంపీడీవోలను, మున్సిపల్ కమిషనర్లను కలెక్టర్ ఆదేశించారు. ఈ రోజు సాయంత్రం లోపు 100 శాతం గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. టెలికాన్ఫరెన్స్లో నగరపాలక కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, కర్నూల్, పత్తికొండ ఆర్డీవోలు, సర్వ శిక్ష అభియాన్ పిఓ వేణుగోపాల్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల విద్యా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నతోనే భవిష్యత్తుకు భరోసా

- మరెవరూ జగన్ లాంటి పాలన చేయలేరు
- పేదవాడి శ్రేయస్సే జగనన్న లక్ష్యం
- వైసీపీ జిల్లాల అధ్యక్షుడు బి.వై. రామయ్య, కాటసాని
- 19వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం
- జోరువానలోనే కొనసాగించిన కార్యక్రమం



కల్లూరు, జూలై 26, మనం న్యూస్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డితోనే పేదల భవిష్యత్తుకు భరోసా లభించిందని వైయస్ఆర్ సిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు, నగర మేయర్ బి.వై. రామయ్య, నంద్యాల జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 19వ వార్డులో 47వ సచివాలయ పరిధిలో వారు గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమాన్ని నిర్వహించారు. 19వ వార్డులో తొలి రోజు జోరువాన కురుస్తున్న కూడా కార్యక్రమం కొనసాగించడం విశేషం. ప్రతి ఇంటికి వెళ్లి బుక్ లెట్ అందజేసి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే స్థానిక సచివాలయ ఎ.ఎన్.ఎం. అనురాధ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఆమెకు తినిపించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అవినీతి రహిత పాలనే సంకల్పంగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, అన్ని ప్రాంతాల అభ్యున్నతే లక్ష్యంగా సమర్థవంత పాలనా అందిస్తున్న దమ్మున ఏకైక వ్యక్తి వైయస్ జగన్ మాత్రమే అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా మళ్ళీ వైయస్ జగన్ ముఖ్యమంత్రి అవుతారని పేర్కొన్నారు. వైయస్ జగన్ అమలు చేస్తున్న నవరత్నాలతో ఆయనకు ప్రజల్లో ఆదరణ పెరుగుతోందన్నారు. ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ ప్రతి సచివాలయ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం 20 లక్షలు విడుదల చేస్తే, కల్లూరు అర్బన్ కి మాత్రం అదనం 3 కోట్లు మంజూరు చేశారన్నారు. తద్వారా మరో 20 లక్షలు ప్రతి సచివాలయానికి మంజూరు అయ్యాయన్నారు. ఒక్కొక్క సచివాలయానికి రూ.40 లక్షలు కేటాయించేందుకు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కరిస్తారానికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, మహిళా విభాగం జోనల్ ఇంచార్జ్ గాజుల శ్వేతరెడ్డి, కార్పొరేటర్లు నాగలక్ష్మి రెడ్డి, లక్ష్మికాంత రెడ్డి, నారయణ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, సాన శ్రీనువాసులు, అయిషా సిద్దిఖా, విక్రమసింహా రెడ్డి, అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, ఏఈ జనార్ధన్, శానిటేషన్ ఇంస్పెక్టర్ ఆర్.రాజు, ట్యాప్ ఇంస్పెక్టర్ రఫిక్, మేస్త్రి నర్సింహులు, నాయకులు కనికే శివరాం స్వామి, బాలచంద్ర రెడ్డి, బాబురెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, డిష్ అనిల్, బాబన్న, ఎస్.కే. యూనూస్, లక్ష్మిపతి, తిరుపాలు, సుభాషిణి, వేదవతి, చంద్రిక, శ్రీనివాస యాదవ్, రమణ, సంతోష్, రాజేష్, రాజశేఖర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల విద్యార్థులకు ట్రై సైకిల్స్ పంపిణీ

నంద్యాల ప్రతినిధి, జూలై 26, మనం న్యూస్ : చైతన్య కళాభారతి స్వచ్ఛంద సంస్థ నంద్యాల వారు ఫౌండేషన్ రూవిరాల్టా స్పెయిన్ వారి సహకారంతో స్కూల్ కి వెళ్లే వికలాంగుల విద్యార్థులకు 17 ట్రై సైకిల్స్ పంపిణీ చేసినట్లు వాసగిరి విజయ భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహానంది, నంద్యాల, సిరివెళ్ల వెలుగోడు మండలాల నుండి వికలాంగుల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్తి టీచర్స్ అయినా అయుబ్ , శైమావతి, పుష్పలత పాల్గొని వారి సెంటర్స్ నుండి వచ్చిన విద్యార్థులకు ట్రై సైకిల్స్ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమము అంతా సంస్థ ప్రెసిడెంట్ అయినా వాసగిరి విజయ భాస్కర్ సంస్థ ప్రతినిధి అయిన వరలక్ష్మి పాల్గొన్నారు.




## నారాయణ విద్యార్థి జాతీయ పోటీలకు ఎంపిక



కర్నూలు క్రీడా, జూలై 26, మనం న్యూస్ : స్థానిక మాధవ నగర్ లోని నారాయణ పాఠశాల విద్యార్థి (6వ తరగతి) విశ్వేష్ ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ కరాటే పోటీలకు ఎంపికయ్యారనీ నారాయణ స్కూల్స్ ఎజియం రమేష్ కుమార్ తెలిపారు. బుధవారం పాటశాలలో ప్రిన్సిపాల్ మహ్మద్ అల్తఫ్ అధ్యక్షతన, ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కరాటే పోటీలలో రాణించిన విద్యార్థి నీ ఎజియం అభినందించారు. ఈ సందర్భంగా ఎజియం మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి శారీరక దఢత్వం ముఖ్యమని అన్నారు. ఇటీవల వైజాక్ లో అండర్ -10 విభాగంలో మూడవ ఎపి స్టేట్ కరాటే ఛాంపియన్ షిప్ -2023 అధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో విస్వేత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించారన్నారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో జిల్లా స్థాయిలో బంగారు పతకం సాధించగా , వరుసగా రాష్ట్రస్థాయి లో సైతం బంగారు సాధించి, వచ్చే నెలలో చండిగర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐదుర్గాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

- కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ నెం. 08514 - 294898
- అధికారులను సూచించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

నంద్యాల, జూలై 26, మనం న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన కారణంగా తుఫాన్ ప్రభావ నేపథ్యంలో భారీ వర్షాల వల్ల ప్రజలను అప్రమత్తం చేసేందుకు అధికారులందరూ సిద్ధంగా ఉండాలని సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాల వల్ల జిల్లాను రెడ్ అలెర్ట్గా ప్రకటించిన నేపథ్యంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు అందుబాటులో ఉండి ప్రజలను అప్రమత్తం చేయాల న్నారు. ఇరిగేషన్, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, వ్యవసాయ అధికారులు, ఆర్డీఓలు, తాశీల్దార్లు, ఎంపీడీఓలు, తదితర మండల గ్రామస్థాయి అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి అధిక వర్షాల వల్ల ప్రజలు ప్రమాద బారిన పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వాగులు, వంకలు, నదులకు గండ్లు పడకుండా పరివాహక ప్రాంతాలలో పర్యటించి ఎప్పటికప్పుడు తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేరేవేసేందుకు సంబంధిత మండల తాసిల్దారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ నెం. 08514 - 294898 :- తుఫాన్ ప్రభావిత కారణంగా ఏదైనా సమాచారం కొరకు జిల్లా కలెక్టరేట్‌లో 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ తెలిపారు. ప్రజలు ఏదేని సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ నెం. 08514 - 294898 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చన్నారు. కంట్రోల్ రూమ్ ఈ నెల 26 నుండి 28వ తేదీ వరకు 24 గంటల పాటు నిరంతరాయంగా పనిచేస్తుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జంగమ కుల మహిళా కమిటీ ఎన్నికపై సన్నాహాలు

ఆదోని, జూలై 26, మనం న్యూస్ : దేవాలయాల్లో నిత్యం పూజలు చేస్తూ, ప్రజా కార్యక్రమాల్లో నిమగ్నమవుతున్న జంగమ కులస్తుల హక్కుల సాధించుకోవడం కోసం జంగమ కుల మహిళా కమిటీని ఎన్నుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు జంగమ కుల అల్కురి మఠం మహర్షి గిరిజా వాణి బుధవారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 10వ తేదీన పట్టణంలోని శ్రీ పేట వీరభద్ర స్వామి దేవాలయం నందు జంగమ మహిళల సమావేశాన్ని ఏర్పాటు చేసుకునేందుకు పూనుకున్నట్లు చెప్పుకొచ్చారు. శ్రీ పేట వీరభద్ర స్వామి దేవాలయం నందు ఉదయం గం,,9లకు చేరుకుని ముందుగా వినాయక స్వామికి, శ్రీ వీరభద్రేశ్వరుడికి పంచామతాభిషేకం చేపట్టి అనంతరం సమా వేశాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలియజేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ సమావేశానికి జంగమ కుల మహిళ లందరూ పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. జంగమ కులస్తుల ఎదుర్కొం టున్న సమస్యలపై మహిళల వంతుగా ప్రభుత్వాలకు వినిపించే విధంగా ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## సారా విక్రేత అరెస్ట్



ఓర్వకల్లు, జూలై 26, (మనం న్యూస్) : మండల పరిధిలోని గుట్టపాడు గ్రామం పరిసర ప్రాంతాల్లో అక్ర మంగా నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తిని బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై రాజారెడ్డి తెలిపిన వివరాల మేరకు.. ఓర్వకల్లు గ్రామం పెండేకంటి నగర్‌కు చెందిన షికారి పర్సు నాటుసారా విక్రయిస్తున్నాడన్న సమా చారంతో పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. అతని వద్ద నుండి 15 లీటర్ల నాటుసారా, టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనాన్ని స్వాధీన పరచు కొని సీజ్ చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. మండలంలో ఎక్కడైనా నాటు సారా కాచిన, అమ్మిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన చట్టపర మైన కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని ఎస్సై హెచ్చరించారు.

## ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ నిర్మాణం కోసం అవసరమైన భూములను త్వరితగతిన గుర్తించండి

- జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య





కర్నూలు సిటీ, జూలై 26, మనం న్యూస్ : ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ నిర్మాణం కోసం అవసరమైన భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య రెవెన్యూ, సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలు నందు ఏపిఐఐసి భూములకు సంబంధించి రెవెన్యూ, సంబందిత అధికారులతో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ కోసం అవసరమైన భూములను త్వరితగతిన సేకరించి ఏపిఐఐసి వారికి అందజేయాలని కర్నూలు ఆర్డిఓ, తహశీల్దార్లను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా అక్కడ త్రాగు నీటి కోసం ఏర్పాటు చేయనున్న పైప్ లైన్స్ ఉన్న అడ్డంకులను కూడా తొలగించేలా రెవెన్యూ అధికారులు కషి చేయాలన్నారు. ఏపిఐఐసికి కేటాయించిన భూములను కూడా ముటేషన్స్ ద్వారా త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఏపిఐఐసి జోనల్ మేనేజర్ టి.కష్ణమోహన్ రావు, కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్, సర్వే ఏడి శ్రీరామ్మోహన్, కర్నూలు రూరల్ తహశీల్దార్ ఆర్.శివరాముడు, కల్లూరు తహశీల్దార్ రమేష్ బాబు, ఓర్వకల్లు తహశీల్దార్ శివ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విజేతలకు మేయర్ అభినందనలు



కర్నూలు క్రీడా, జూలై 26, మనం న్యూస్ : కరాటే అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి అధ్వర్యంలో ఈ నెల 23న విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో అండర్-10, 12, 13, 16-17 విభాగాల్లో విశ్వేష్, మహ్మద్ గౌస్, విశ్వకల్ప చైత్ర, జశ్వంత్ గౌడ్ బంగారు పతకాలు సాధించారు. వీరు బుధవారం ఏబి కరాటే అకాడమీ కోచ్ ఫయాజ్ అధ్వర్యంలో నగర మేయర్ బి.వై. రామయ్యను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా చిరు క్రీడాకారులను మేయర్ అభినందించారు. అనంతరం కేక్ కట్ చేసి చిరు క్రీడాకారులకు మేయర్ తినిపించారు.

# అమ్మాయిలకు అంత కోపమా?
# హర్మన్‌ప్రీత్‌ను తప్పుబట్టిన షాహిద్ అఫ్రిది!



న్యూఢిల్లీ: టీమిండియా మహిళల కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ తీరును పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది కూడా తప్పుబట్టాడు. ఔట్ విషయంలో హర్మన్ ప్రీత్ అంతలా రియాక్ట్ అవ్వాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డాడు.బంగ్లాదేశ్తో ఇటీవల ముగిసిన మూడో వన్డేలో అంపైర్ నిర్ణయంపై అసహనం వ్యక్తం చేసిన హర్మన్ ప్రీత్‌పై ఐసీసీ కఠిన చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే.75 శాతం మ్యాచ్ ఫీజుతో పాటు 2 మ్యాచ్లు ఆడకుండా నిషేధం విధించింది. ఇప్పటికే హర్మన్ ప్రవర్తనను టీమిండియా మాజీ క్రికెటర్ల మదన్లాల్, డయానా ఎడుల్జీ తప్పుబట్టగా.. తాజాగా షాహిద్ అఫ్రిది కూడా ఆమె తీరుపై విమర్శలు గుప్పించాడు.'భారత జట్టు విషయంలోనే కాదు. గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగాయి. అయితే మహిళా క్రికెట్లో ఇలాంటివి జరగడం చాలా అరుదు. ఎందుకంటే మహిళలు ఇంతగా ఆగ్రహానికి గురవ్వరు. హర్మన్ ప్రీత్‌కు విధించిన ఈ శిక్షతో భవిష్యత్తులో ఇలాంటివి జరగవనుకుంటున్నా. క్రికెట్లో దూకుడు సహజమే. అయితే నియంత్రించుకునే శక్తి కూడా ఉండాలి. హర్మన్ ప్రవర్తన హద్దులు ధాటింది. ఔట్ విషయంలో అంతగా రియాక్ట్ అవ్వాల్సిన అవసరం లేదు.'అని అఫ్రిది చెప్పుకొచ్చాడు.

ఎల్‌బిడబ్ల్యూ విషయంలో అంపైర్ తప్పుడు నిర్ణయం ప్రకటించారని తీవ్ర ఆగ్రహానికి గురైన హర్మన్‌ప్రీత్ కౌర్.. తన బ్యాట్తో వికెట్లను బలంగా కొట్టింది. అంతటితో ఆగకుండా క్రీజును వీడే సమయంలో అంపైర్ను బండ బూతులు తిట్టింది. పోస్ట్ మ్యాచ్ ప్రజంటేషన్లోనూ అంపైర్లు ఏకపక్షంగా వ్యవహరించారని ఆరోపణలు గుప్పించింది. మరోసారి బంగ్లాదేశ్‌కు వచ్చినప్పుడు అంపైర్లతో ఎలా వ్యవహరించాలో కూడా నేర్చుకొని వస్తామని వ్యంగ్యస్త్రాలు సంధించింది. ట్రోఫీ ఫొటో సెషన్ సందర్భంగా అంపైర్లను కూడా ఆహ్వానించాలని మాట్లాడి ప్రత్యర్థి ఆటగాళ్ల ఆగ్రహానికి గురైంది. ఈ ఘటనలను తీవ్రంగా పరిగణించిన ఐసీసీ నాలుగు డీమెరిట్ పాయింట్స్ విధించి 2 మ్యాచ్లు ఆడకుండా కఠిన చర్యలు తీసు కుంది. ఐసీసీ చర్యలతో హర్మన్ ప్రీత్ కౌర్ ఆసియా కప్లో తొలి రెండు మ్యాచ్లకు దూరం కానుంది. ఆమె గైర్హాజరీలతో టీమిండియాను స్మృతి మంధాన నడిపించనుంది.

# టీమిండియా కొత్త జెర్సీ..

## వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌కు రెడీ..

## వీడియో విడుదల చేసిన బీసీసీఐ..!



కరేబియన్ దీవుల్లో ఆతిథ్య వెస్టిండీస్తో జరిగే వన్డే సిరీస్లో టీమిండియా కొత్త జెర్సీతో బరిలోకి దిగనున్నది. భారత క్రికెట్ జట్టు కొత్త జెర్సీ భాగస్వామి అయిన అడిడాస్ కొత్త జెర్సీని విడుదల చేసింది. భారత జట్టులోని ఆటగాళ్లందరూ కొత్త జెర్సీతో ఫొటోషూట్ చేసిన వీడియోను బీసీసీఐ ట్విట్టర్లో షేర్ చేసింది. పలువురు క్రికెటర్లు సైతం కొత్త జెర్సీలకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. కొత్త జెర్సీలో భారత జట్టు వెస్టిండీస్తో మూడు వన్డేలు ఆడనున్నది. అలాగే ఆస్ట్రేలియా, ఆసియా క్రీడల్లోనూ టీమిండియా అదే జెర్సీతో కనిపించనున్నది. లేత నీలం రంగు జెర్సీలో కొన్ని ముదురు నీలం గీతలు ఉండగా.. అలాగే ఎడమవైపున బీసీసీఐ లోగో ఉండేలా డిజైన్ చేశారు. అలాగే జట్టు స్పాన్సర్ డ్రీమ్ 11 పేరుతో పాటు పేరును సైతం జెర్సీ ముందు భాగంలో ఉండేలా ఏర్పాటు చేశారు. అడిడాస్ లోగో ఛాతీకి కుడి వైపున ఉంటుంది. జెర్సీపై రెండు వైపులా మూడు తెల్లటి చారల మాదిరిగా స్ట్రిప్స్ ఉండగా.. కాలర్, స్లీవ్స్‌లో ఆరెంజ్ కలర్తో డిజైన్ చేశారు. టెస్టుల సందర్భంగా విడుదల చేసిన జెర్సీపై ఫ్యాన్స్ మండిపడ్డారు. 'డ్రీమ్ ఎలెవన్' పెద్దగా ముద్రించడం, దేశం పేరును తొలగించడంతో విమర్శలు వెల్లువెత్తాయి.

### వెస్టిండీస్ - భారత్ వన్డే షెడ్యూల్

మొదటి వన్డే: జూలై 27, కెన్సింగ్టన్ ఓవల్, బార్బడోస్‌రెండో వన్డే: జూలై 29, కెన్సింగ్టన్ ఓవల్, బార్బడోస్‌మూడో వన్డే: ఆగస్టు 1, బ్రియాన్ లారా స్టేడియం, ట్రినిడాడ్‌వెస్టిండీస్తో వన్డే సిరీస్ కోసం భారత జట్టురోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్మన్ గిల్, రితురాజ్ గైక్వాడ్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా (వైస్ కెప్టెన్), శార్దూల్ ఠాకూర్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, యుజ్వేంద్ర చాహల్, ఉజ్వేంద్ర చాహల్, అక్షర్ పటేల్, ముఖేష్ కుమార్.

## చరిత్ర సృష్టించిన ఆస్ట్రేలియా ప్లేయర్..

# ఫ్యామిలీ మొత్తం క్రికెటర్లే!



న్యూఢిల్లీ: ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్ కిమ్ గార్త్ అరుదైన ఘనతను అందుకుంది. తనతో పాటు తల్లి, తండ్రి, సోదరుడు ప్రాతినిథ్యం వహించిన దేశానికి వ్యతిరేకంగా వన్డే మ్యాచ్ ఆడి చరిత్ర సృష్టించింది. అంతర్జాతీయ క్రికెట్లో ఇలా కుటుంబం మొత్తం ప్రాతినిథ్యం వహించిన జట్టుకు వ్యతిరేకంగా ఆడటం ఇదే తొలిసారి. అసలు కుటుంబం మొత్తం క్రికెటర్లుగా ఉండటమే అరుదైన అంశం. ఓ క్రికెటర్ రెండు దేశాలకు ప్రాతినిథ్యం వహించడం సాధారణమే అయినప్పటికీ.. తనతో పాటు కుటుంబంలోని నలుగురు క్రికెటర్లు ప్రాతినిథ్యం వహించిన జట్టుతో పోటీపడటం ఇదే తొలిసారి. ఐర్లాండ్‌తో మంగళవారం జరిగిన రెండో వన్డేతో కిమ్ గార్త్ ఈ అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. 2010 నుంచి 2019 వరకు ఐర్లాండ్‌కు ప్రాతినిథ్యం వమించిన కిమ్ గార్త్.. 2022 నుంచి ఆస్ట్రేలియాకు ఆడుతోంది. కిమ్ తండ్రి జోనాథన్ గార్త్, తల్లి అన్నే మేరీ మెక్డోనాల్డ్, తమ్ముడు జోనాథన్ గార్త్ ఐర్లాండ్ జాతీయ జట్టుకు ప్రాతినిథ్యం వహించారు.ఇక ఐర్లాండ్తో జరిగిన రెండో వన్డేలో ఆసీస్ 153 పరుగులు భారీ తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 321 పరుగులు చేసింది. ఎల్లీస్ పెర్రీ(91), అష్లే గార్డ్నర్(65) హాఫ్ సెంచరీలతో రాణించగా.. బెత్ మూనీ (49) విలువైన పరుగులు చేసింది. అనం తరం ఐర్లాండ్ 38.2 ఓవర్లలో 168 పరుగు లకు కుప్పకూలింది. యామీ హంటర్(50), గాబీ లివిస్(37) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఈ మ్యాచ్‌లో కిమ్ గార్త్ ఓ వికెట్ పడగొట్టింది. 6 ఓవర్ల పాటు బౌలింగ్ చేసిన ఆమె 2 ఓవర్లను మెయిడిన్ చేసి 9 పరుగులు మాత్రమే ఇచ్చింది.

# బార్బీ గర్ల్.. బేబీ డాల్..

## బార్బీ గర్ల్.. బేబీ డాల్ .. కియారా అద్వానీ లుక్‌కి నెటిజన్లు ఫిదా

గ్లామరస్ రోల్స్, పర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్స్.. ఇలా ఏ పాత్రకైనా ప్రాణం పోసే నటీమణుల్లో టాప్లో ఉంటుంది కియారా అద్వానీ . ఈ ముంబై బ్యూటీ భరత్ అనే నేను సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలుకరించింది. ఆ తర్వాత వినయ విధేయ రామ చిత్రంలో నటించింది. ప్రస్తుతం శంకర్-రాంచరణ్ కాంబోలో వస్తున్న గేమ్ ఛేంజర్‌లో ఫీ మేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. ఇటీవలే కార్తీక్ ఆర్యన్‌తో కలిసి నటించిన సత్య ప్రేమ్ కీ కథ సినిమాతో మంచి హిట్ అందుకుంది. సిద్దార్థ్ మల్హోత్రాను పెళ్లి చేసుకున్న తర్వాత సెకండ్ ఇన్నింగ్స్‌లో ప్రొఫెషనల్‌గా ఫుల్ బిజీగా మారిపోయింది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే కియారా అద్వానీ తాజాగా కచర్ వీక్‌లో మెరిసిపోయింది. బార్బీ గర్ల్, బేబీ డాళ్.. గుండె జిగేలు జిగేలు జిగేలు మంటుందే.. బార్బీ గర్ల్, బేబీ డాళ్.. గుండె గుబేలు గుబేలు గుబేలు మంటుందే.. అంటూ మిర్చి సినిమాలో ప్రభాస్ హీరోయిన్ గురించి పాడుకునే పాటను మరోసారి గుర్తు చేస్తోంది. సిల్వర్ కలర్ చమ్కీలతో డిజైన్ చేయబడ్డ గులాబీ రంగు డ్రెస్‌లో ర్యాంప్‌పై హొయలుపోతూ షోకు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఇండియా కచర్ వీక్ 2023లో బార్బీ డాల్‌లా మెస్మరైజ్ చేస్తున్న ఇప్పుడు నెటిజన్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. నెమలి ర్యాంప్ వాక్ చేస్తుందా..? అన్నట్టుగా ఉన్న కియారా విజువల్స్ ఇప్పుడు నెట్టింట్లో ట్రెండింగ్ అవుతున్నాయి.



Kiara Adwani

# వరుణ్‌తేజ్ సాలిడ్ ప్రాజెక్ట్ కోసం బాలీవుడ్ బ్యూటీ.!

మెగా ఫ్యామిలీ నుంచి ఉన్న యంగ్ జెనరేషన్ లో అయితే ఎప్పటికప్పుడు కొత్తగా ట్రై చేస్తూ డిఫరెంట్ సినిమాలు అందించేది మాత్రం మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ అని చెప్పాలి. ఇప్పుడు కూడా గాండీవదారి అర్జున, నెక్స్ట్ నేవల్ బేస్డ్ స్టోరీ లతో రాబోతున్న వరుణ్ తేజ్ రీసెంట్ గా ప్రముఖ దర్శకుడు కరుణ కుమార్ తో అయితే ఓ సాలిడ్ ప్రాజెక్ట్ చేస్తున్నట్టుగా టాక్ వచ్చింది. మరి ఈ చిత్రం ఈ జూలై లోనే అనౌన్స్ కానుండగా లేటెస్ట్ గా అయితే దీనిపై ఆసక్తికర న్యూస్ వినిపిస్తుంది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ బ్యూటీ నోరా ఫతేహి కనిపించనుందట. అయితే ఆమె ఫీమేల్ లీడ్ కాదు కానీ ఓ కీలక పాత్రలో అయితే నోరా కనిపించనుంది అని తెలుస్తుంది. ఇక ఈ చిత్రం గ్రాండ్ గా ఈ జూలై 27న లాంచ్ కాబోతుండగా వైరా ఎంటర్టైన్మెంట్స్ వారు ఈ చిత్రాన్ని నిర్మాణం వహిస్తున్నారు. ఇక మరిన్ని డీటెయిల్స్ మున్ముందు రానున్నాయి.



మనం సినిమా manamcinema

# 'బేబీ'కి స్పెషల్ గిఫ్ట్ పంపిన హీరో రామ్

బేబీ వచ్చి వారం దాటినా ఇంకా అదే మత్తులో యూత్ ఊగిపోతున్నారు. కల్ట్ బొమ్మ అంటూ రివ్యూలు ఇచ్చేస్తున్నారు. ఓ వైపు జోరుగా వానలు పడుతున్నా.. మరో వైపు బేబితో హాల్స్ నిండుగా కనిపిస్తున్నాయి. అసలు స్టార్ కాస్ట్ లేదు. పెద్ద డైరెక్టర్, పెద్ద ప్రొడక్షన్ సంస్థ అంత కన్నా కాదు. కేవలం కంటెంట్‌ను నమ్ముకుని సినిమా తీశారు. ఇప్పుడా నమ్మకమే కోట్లు కుమ్మరిస్తుంది. హిట్ నుంచి డబుల్, ట్రిపుల్ బ్లాక్ బస్టర్ దిశగా బేబి సినిమా పరుగులు పెడుతుంది. ఇక ఈ చిత్రం సాధించిన సక్సెస్ పట్ల సినీ పరిశ్రమకి సంబంధించిన పలువురు ప్రముఖులు ఇప్పటికే ప్రశంసల వర్షం కురిపించారు. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమాను చూసిన టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ హీరో రామ్ పోతినేని చిత్రయూనిట్ పై ప్రశంసలు కురిపించాడు.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.